RNI : APBIL/2023/86665

రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 132 | గురువారం 19 - 6 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 132 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 19 THURSDAY JUNE 2025 | PAGES : 8 | Rs :2-00

ప్రచార పిచ్చితో ప్రజల ప్రాణాలు తీస్తామంటే ..

చూస్తూ ఊరుకోవాలా?: హెూంమంత్రి అనిత

అమరావతి: ప్రచార పిచ్చితో జగన్ మనుషుల ప్రాణాలు హరిస్తున్నారని ఏపీ హెూంమంత్రి అనిత అన్నారు. జగన్ పల్నాడులో పర్యటిస్తుండగా.. ఓ యువకుడు మృతి చెందడంపై ఆమె స్పందించారు."జగన్ ప్రేరేపించిన బెట్టింగ్‌కు ఏడాది కిందట నాగమల్లేశ్వరరావు ఆత్మహత్య చేసుకున్నాడు. ఏడాది తర్వాత పరామర్శ పేరుతో రాజకీయ యాత్ర చేపట్టారు. ఈ క్రమంలో మరో ప్రాణాన్ని బలితీసుకున్నారు. ప్రచార పిచ్చితో ప్రజల ప్రాణాలు తీస్తామంటే చూస్తూ ఊరుకోవాలా?"అని మంత్రి ప్రశ్నించారు.

మంత్రి నారా లోకేష్ ఢిల్లీ సుడిగాలి పర్యటన లో ఎంపీ సానా సతీష్ బాబు

కాకినాడ: పలువురు కేంద్ర మంత్రులను కలిసిన మంత్రి నారా లోకేష్ బాబు పర్యటనలో రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు తన సహచర ఎంపీలతో కలసి పాల్గొన్నారు మొదట ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్ ని ఆయన అధికార నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.రాష్ట్ర అభివృద్ధి, కేంద్ర–రాష్ట్ర సహకారం, యువత భవిష్యత్తు వంటి కీలక అంశాలపై ఈ భేటీలో చర్చ జరిగింది.తదుపరి భారత ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమల కేంద్ర మంత్రి చిరాగ్ పాస్వాన్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా, మంత్రి శ్రీ నారా లోకేష్ గారు ఆహార ప్రాసెసింగ్ రంగంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించిన అభివృద్ధి ప్రాజెక్టులు, పెట్టుబడి అవకాశాలు మరియు సహకార అంశాలపై చర్చించారు. ఆంధ్రప్రదేశ్‌లో ఆహార ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు, రైతులకు మెరుగైన సౌకర్యాల కల్పన మరియు ఉపాధి అవకాశాలు కల్పించాలని కేంద్రమంత్రిని నారా లోకేష్ కోరడం జరిగింది.తదుపరి కేంద్ర విద్యా శాఖ, నైపుణ్య అభివృద్ధి, వ్యవస్థాపకత శాఖలకు మంత్రి దర్మేంద్ర ప్రధాన్ ని కలిశారు ఈ సమావేశంలోరాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు తో పాటు కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎంపీలు మాగుంట శ్రీనివాసరెడ్డి,లావు శ్రీకృష్ణ దేవరాయలు, కేశినేని శివనాథ్(చిన్ని), భైరెడ్డి శబరి తదితరులు పాల్గొన్నారు.

మామిడి, పొగాకు, కోకో పంటల మద్దతు ధరలపై సీఎం చంద్రబాబు సమీక్ష



అమరావతి: పొగాకు, మామిడి తదితర పంట ఉత్పత్తులకు సంబంధించి నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా రైతులకు అండగా నిలవాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.పంట ఉత్పత్తులను వాణిజ్య కోణంలోనే చూడాలని, వీలైనంత మెరుగైన ధర వచ్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. హెచ్డీ బర్లీ పొగాకు కొనుగోళ్లలో వేగం పెంచాలని సీఎం ఆదేశించారు.మామిడి, పొగాకు, కోకో పంటల మద్దతు ధరతో పాటు వివిధ అంశాలపై సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. మిగిలిన 53 మిలియన్ కేజీల హెచ్డీ బర్లి పొగాకును త్వరగా కొనుగోలు చేయాలని ఆదేశించారు. ఇందులో 33 మిలియన్ కేజీల పొగాకును 24 కంపెనీల ద్వారా కొనుగోలు చేసేలా చర్యలు తీసుకున్నట్టు అధికారులు వివరించారు. మరో 20 మిలియన్ కేజీల పొగాకును ఏపీ మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలుకు ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు.పామ్ ఆయిల్‌పై సుంకం తగ్గింపు, మ్యాంగో పల్ప్‌పై జీఎస్టీని 12 శాతం నుంచి 5 శాతానికి తగ్గించే అంశంపై ఇప్పటికే కేంద్రంతో మాట్లాడానని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. దీనిపై అధికారులు సంబంధిత కేంద్ర ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. మామిడి పంటకు సంబంధించి పంట ప్రణాళికపై రైతులకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలన్నారు. పండించిన పంటకు సరైన ధర దక్కాలంటే.. ఆ పంటకు మార్కెట్‌లో ఎలాంటి డిమాండ్ ఉందనే సమాచారం రైతులకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం మామిడికి కిలోకు 4 రూపాయల చొప్పున అదనంగా మద్దతు ధర ఇస్తున్నామని.. ప్రాసెసింగ్ యూనిట్లు 8 రూపాయలకి తగ్గకుండా కొనుగోలు చేసేలా చూడాలని అధికారులకు సూచించారు. రైతులకు నష్టం రాకుండా ప్రభుత్వం ఆదుకుంటుందని ముఖ్యమంత్రి తేల్చిచెప్పారు.

ఉద్యోగుల పదోన్నతుల్లో రిజర్వేషన్ల అమలుపై ..

మంత్రివర్గ ఉపసంఘం

అమరావతి: సుప్రీంకోర్టు ఆదేశాలు సహా ప్రస్తుత మార్గదర్శకాల ప్రకారం ఉద్యోగుల పదోన్నతుల్లో రిజర్వేషన్ల అమలు అంశాన్ని అధ్యయనం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం మంత్రివర్గ ఉప సంఘాన్ని నియమిస్తూ ఆదేశాలిచ్చింది.పదోన్నతుల్లో రిజర్వేషన్ల నియమం, వర్తింపుపై ఇప్పటికే అధికారుల కమిటీ ఇచ్చిన నివేదికలను పరిశీలించడం సహా సుప్రీంకోర్టు, హైకోర్టు ఆదేశాల అమలు కోసం ఐదుగురు మంత్రులతో జీవోఎంను నియమిస్తున్నట్లు ప్రభుత్వం తెలిపింది.మంత్రి వర్గ ఉపసంఘంలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, మహిళా, శిశు సంక్షేమశాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, పౌర సరఫరాశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఉన్నారు. మంత్రులకు న్యాయపరమైన అంశాలు, పరిపాలన పరమైన అంశాల్లో తగిన సహకారం అందించేందుకు పలు విభాగాల కార్యదర్శులను ప్రత్యేక సభ్యులుగా నియమించింది. మంత్రుల సమావేశాలు, నివేదికల తయారీకి అవసరమైన చర్యలు తీసుకోవాలని సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శిని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఆదేశించారు.

జగన్‌కు ప్రజాస్వామ్యం మీద గౌరవం లేదు

మంత్రి నిమ్మల రామానాయుడు

అమరావతి: కాన్వాయ్‌లోని వాహనం ఢీకొని దళితుడికి తీవ్ర గాయాలై చనిపోతే పట్టించుకోని జగన్‌కు రాజకీయాల్లో ఉండే అర్హత ఉందా? అని మంత్రి నిమ్మల రామానాయుడు ప్రశ్నించారు.జగన్ పరామర్శకు వెళ్లినట్టు లేదు.. ప్రజలపై దండయాత్రకు వెళ్లినట్టుగా ఉందని ఎద్దేవా చేశారు. ఏడాది కిత్రం బెట్టింగ్‌ల పిచ్చితో చనిపోయిన వ్యక్తికి ఇప్పుడు పరామర్శ ఏంటని నిలదీశారు."రాష్ట్రంలో అలజడులు సృష్టిస్తూ ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేలా చేస్తున్నారు. జగన్ కుట్రపూరిత కార్యక్రమాలు చేపడుతున్నారు. పరామర్శల పేరుతో రాజకీయ యాత్రలు చేస్తున్నారు. జగన్‌కు ప్రజాస్వామ్యం మీద గౌరవం లేదు. రాజకీయ నాయకుడికి ఉండాల్సిన ఒక్క లక్షణం కూడా ఆయనకు లేదు. పరామర్శ యాత్ర.. యుద్ధ వాతావరణంలో వెళున్నట్టు ఉంది. డీజే యాత్రలు, గజమాలలతో పరామర్శలు ఎక్కడా చూడలేదు. నాగమల్లేశ్వరరావు మృతికి కూటమి ప్రభుత్వమే కారణమని ఆరోపిస్తున్నారు. బెట్టింగ్‌ల్లో అతను రూ.లక్షల్లో నష్టపోయినట్టు స్థానికులు చెబుతున్నారు. నాగమల్లేశ్వరరావు మృతికి జగనే కారణం" అని నిమ్మల రామానాయుడు ఆరోపించారు.

ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మంత్రి నారా లోకేశ్

వెన్నా బాలకోటిరెడ్డి కుటుంబానికి జీవితాంతం అండగా ఉంటానని హామీ

ఇంటిపై తీసుకున్న రుణాన్ని తీర్చిన మంత్రి లోకేశ్

బాలకోటిరెడ్డి సతీమణికి నెలనెలా ఆర్థికసాయం అందజేత

అమరావతి: కార్యకర్తే అధినేత అనే మాటను శిరసావహిస్తూ ఆపదవేళ వారికి అన్ని విధాల అండగా నిలుస్తున్నారు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్. గత ప్రభుత్వ పాలనలో రౌడీ మూకల దాడిలో దారుణహత్యకు గురైన పల్నాడు జిల్లా రొంపిచర్ల మండల టీడీపీ అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ వెన్నా బాలకోటిరెడ్డి కుటుంబానికి పెద్దకొడుకులా జీవితాంతం అండగా ఉంటాననే హామీని మంత్రి నిలబెట్టుకున్నారు. దివంగత వెన్నా బాలకోటిరెడ్డి ఇంటిపై తీసుకున్న రుణాన్ని మంత్రి లోకేశ్ తీర్చారు. ఆయన సతీమణి వెన్నా నాగేంద్రమ్మకు నెలనెలా ఆర్థికసాయం అందజేస్తూ ఇంటికి పెద్దకొడుకులా అండగా నిలిచారు.

పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తల బాధ్యత తీసుకున్న మంత్రి లోకేశ్

అలవాల గ్రామానికి చెందిన వెన్నా బాలకోటిరెడ్డి నాలుగు దశాబ్దాల పాటు పార్టీ కోసం కష్టపడి పనిచేశారు. ప్రజల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. దీనిని ఓర్చుకోలేని గూండాలు అప్పటి వైసీపీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అండతో ఇంట్లో నిద్రిస్తున్న బలాకోటిరెడ్డిని తుపాకీతో కాల్చిచంపారు.

ఫాస్టాగ్ వార్షిక పాస్.. ఇదో గేమ్ ఛేంజర్: పవన్ కల్యాణ్

ఫాస్టాగ్ వార్షిక పాస్‌ల ప్రకటనపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హర్షం

ఇది రహదారి ప్రయాణంలో గొప్ప మార్పు తెస్తుందన్న పవన్

రూ. 3వేల పాస్‌తో వాహనదారులకు ఆర్థిక వెసులుబాటు

కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి పవన్ కృతజ్ఞతలు

ఆగస్టు 15 నుంచి ఈ నూతన పాస్ విధానం అమలులోకి

2వ పేజీలో

రైతుల ఆర్థిక సంక్షేమ అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయి: జిల్లా కలెక్టర్ వెంకట మురళి

రాయల్ జర్నలిజం (బాపట్ల) జూన్ 18 : రైతుల అభివృద్ధి దేశ అభివృద్ధి గా పరిగణించాలని బాపట్ల జిల్లా కలెక్టర్ వెంకట మురళి అన్నారు. రైతుల ఆర్థిక సంక్షేమ అభివృద్ధి కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరంతరం కృషి చేస్తున్నాయని చెప్పారు.బుధవారం స్థానిక జిల్లా కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో చెక్కు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న సన్న కారు రైతులకు వ్యవసాయ పరికరాలను 50 శాతం రాయితీతో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు.రైతుల వ్యక్తిగత వ్యవసాయ పరికరాల సరఫరాలో రాయితీ మొత్తమును అందజేసినట్లు వివరించారు.జిల్లాలో గత 5 సంవత్సరాలలో రాయితీ పై పనిముట్లు పొందని రైతులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం స్టేట్ ఫామ్ మేకనైజేషన్ మరియు అగ్రికల్చర్ మేకనైజేషన్ క్రింద వ్యవసాయ యంత్ర పరికరాలను మంజూరు చేసిందని ఆయన తెలిపారు. కర్షక పోర్టల్ ఆధారంగా లబ్ధిదారులను సాంకేతికంగా ప్రభుత్వ వివరాలను వినియోగించి పారదర్శకంగా ఎంపిక చేసి యంత్రాలను అందజేయడమైనదని అన్నారు. 577 మందికి ట్రాక్టర్ తో నడిచే యంత్ర పరికరాలు, 42 మందికి రోటమేటర్లు, 51 మందికి బ్యాటరీ స్ప్రేయర్లు, 374 మందికి పవర్ స్ప్రేయర్లు, 5 గురికి ట్రాక్టర్ స్ప్రేయర్లు, 3 పవర్ వీడర్లు, 4 గురికి బ్రష్ కట్టర్, 5 గురికి పవర్ టిల్లర్లను గత 4 మాసముల నుండి రైతు కేంద్రాల వద్ద అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. మొత్తం ఒక వెయ్యి 61 మంది రైతులకు వివిధ రకాల వ్యవసాయ యంత్ర పరికరాలను అందజేయడమైనదని అన్నారు. ఈ యంత్రాలను ఆగ్రో ద్వారా సరఫరా చేయడమైనదని తెలిపారు. ఒక వెయ్యి 61 మంది రైతులకు వ్యవసాయ యంత్ర పరికరాలకు సంబంధించి 50 శాతం రాయితీ మొత్తం 2 కోట్ల 10లక్షల2వేల358 రూపాయలను రైతులకు అందజేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. ఈ కార్యక్రమంలో కొందరు చిన్న సన్నకారు రైతులకు తైవాన్ స్ప్రేయర్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు, పర్చూరు శాసనసభ్యులు ఏలూరు సాంబశివరావు, బాపుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, జిల్లా వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు రామకృష్ణ, జిల్లా వ్యవసాయ సహాయ సంచాలకులు లక్ష్మి, బాపట్ల వ్యవసాయ అధికారి శారద, రైతులు మరియు పాల్గొన్నారు.

వాతావరణ మార్పుల కారణంగా సీజనల్ వ్యాధులు వచ్చే..

అవకాశం ఉంది: ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

రాయల్ జర్నలిజం(బాపట్ల) జూన్ 18: సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ వైద్యశాల వైద్యులు డాక్టర్ సాయి తేజ అన్నారు. పట్టణంలోని 29వ వార్డు 17వ సచివాలయం బెస్తపాలెంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు సాయి తేజ మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ మార్పుల కారణంగా సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నాయని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండడంతో పాటు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పరిశుభ్రత లేకపోవడం వల్ల సీజనల్ వ్యాధులు అధికంగా వస్తాయని ఇంటి ప్రదేశాలను పరిసర ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచుకుంటేనే రోగాలు దూరంగా ఉంటాయన్నారు. మెడికల్ క్యాంపు ద్వారా బిపి,షుగర్, తదితర పరీక్షలు నిర్వహించి స్థానిక ప్రజలకు సలహాలు సూచనలు చేయడంతో పాటు మందులు అందజేశారు. ఈ క్యాంపులో డాక్టర్ జనిత్, సచివాలయ మెడికల్ సిబ్బంది మౌనిక, స్థానికులు వినోద్, కృష్ణ, కొట్ర వెంకటరావు, పులి వాసు, చాపల సోమయ్య పాల్గొన్నారు.

దీర్ఘకాలికంగా నెలకొన్న కొల్లేరు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి

రాయల్ జర్నలిజం ప్రతినిధి (ఏలూరు) జూన్ 18 : దీర్ఘకాలికంగా నెలకొన్న కొల్లేరు సమస్యకు మానవీయ కోణంలో శాశ్వత పరిష్కారం చూపించాలని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కేంద్ర కమిటీకి విజ్ఞప్తి చేశారు. కొల్లేరు సమస్యను అధ్యయనం చేసేందుకు మూడు రోజుల పర్యటనలో భాగంగా ఏలూరు కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో బుధవారం వినతులు స్వీకరించిన సెంట్రల్ ఎంపవర్మెంట్ కమిటీకి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తన కార్యాలయం ప్రతినిధుల ద్వారా సమగ్ర నివేదిక సమర్పించారు. కొల్లేరు ప్రాంత వాసులు తమ జీవనోపాధి కొరకు వారి కోరిక మేరకు జిరాయితి, డి. ఫామ్ పట్టా, మత్స్యకారుల సొసైటీ భూములు, గ్రామాల్లో మంచినీటి చెరువులు, పశువుల చెరువులు, నివేశన స్థలాలు, స్మశాన వాటికలు, ఆటస్థలాలు, ఆసుపత్రులు, ప్రభుత్వ పాఠశాలలు, ఇతర సామాజిక అవసరాలకు సంబంధించిన భూములను పక్షుల అభయారణ్యం నుంచి తొలగించాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తన నివేదికలో కోరారు. కొల్లేరు ప్రాంత వాసులు, రైతుల మనోభావాలను గౌరవిస్తూ వారికి తగిన న్యాయం చేయాలని తన నివేదిక ద్వారా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విన్నవించారు.

మానసిక ప్రశాంతత, ఒత్తిడి నియంత్రణకు యోగ సాధన ఎంతగానో దోహదపడుతుంది: జిల్లా ఎస్పీ తుషార్ డూడి

రాయల్ జర్నలిజం ప్రతినిధి (బాపట్ల) జూన్ 18 : మానసిక ప్రశాంతత, ఒత్తిడి నియంత్రణకు యోగ సాధన ఎంతగానో దోహదపడుతుందని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. ఎస్పీ ఆదేశాల మేరకు బుధవారం స్థానిక పోలీస్ కవాతు మైదానంలో జిల్లాలోని పోలీసులకు యోగా సాధన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం మే 21 నుండి జూన్ 21 వరకు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న"యోగాంధ్ర" వేడుకలలో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో యోగా గురువులు ధూళిపాల శైలజ పాల్గొని, 32 రకాల యోగాసనాలతో పాటు సూర్య నమస్కారాలు ను పోలీసులకు సాధన చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాపట్ల, చీరాల, రేపల్లె సబ్ డివిజన్ ల పరిధిలోని పోలీసులు, ఏఆర్ పోలీసులు పాల్గొన్నారు. యోగా ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని సాధించవచ్చని ఎస్పీ పేర్కొన్నారు. ప్రతిరోజు కొంత సమయం యోగాసనాలకు కేటాయిస్తే ఒత్తిడిని అధికమించవచ్చునన్నారు. పోలీస్ విధులలో పని ఒత్తిడి అధికంగా ఉండే నేపథ్యంలో యోగా ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆర్ ఐ మౌలుద్దిన్, ఆర్ ఎస్ ఐ కళ్యాణ్, యోగ మాస్టర్ ట్రైనర్స్ గురజాల శ్రీనివాసరావు, కర్పూరపు మంజులత, తల్లి కొండ కృష్ణారావు, ఎం. సూరిబాబు ,బాజీ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఫాస్టాగ్ వార్షిక పాస్.. ఇదో గేమ్ ఛేంజర్: పవన్ కల్యాణ్

అమరావతి: జాతీయ రహదారులపై ప్రయాణించే వారికి ఊరటనిస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఫాస్టాగ్ ఆధారిత వార్షిక పాస్‌ల వ్యవస్థపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ తీసుకున్న ఈ నిర్ణయం, భారత రహదారి మౌలిక సదుపాయాల ప్రస్థానంలో ఒక గేమ్ ఛేంజర్‌గా నిలుస్తుందని ఆయన అభివర్ణించారు. ఈ మేరకు పవన్ కల్యాణ్ 'ఎక్స్ (ట్విట్టర్)' వేదికగా తన అభిప్రాయాలను పంచుకున్నారు.ఫాస్టాగ్ వార్షిక పాస్‌లను ప్రవేశపెట్టాలన్న ప్రయాణికుల చిరకాల డిమాండ్‌కు ఈ నిర్ణయంతో సరైన పరిష్కారం లభించిందని పవన్ పేర్కొన్నారు. టోల్ చెల్లింపుల ప్రక్రియను సులభతరం చేయడంతో పాటు ప్రయాణ ఖర్చులను గణనీయంగా తగ్గించడం ద్వారా ప్రైవేటు వాహన యజమానులకు ఈ కొత్త విధానం ఎంతో మేలు చేస్తుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు."రూ.3000 వార్షిక పాస్‌తో వాహనదారులకు ఆర్థికంగా ఉపశమనం కలగడమే కాకుండా, దేశవ్యాప్తంగా సున్నితమైన, వేగవంతమైన, ఎలాంటి వివాదాలకు తావులేని విధంగా హైవే ప్రయాణం సాధ్యమవుతుంది" అని జనసేనాని పేర్కొన్నారు. ముఖ్యంగా టోల్ ప్లాజాల సమీపంలో నివసిస్తూ, తరచూ ప్రయాణించే వారికి ఈ విధానం వల్ల సమయంతో పాటు ఆర్థిక భారం కూడా తగ్గుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని ప్రభుత్వానికి ప్రజాపాలన పట్ల ఉన్న నిబద్ధతకు నితిన్ గడ్కరీ తీసుకున్న ఈ నిర్ణయం ఒక నిదర్శనమని పవన్ కొనియాడారు.కాగా, ఫాస్టాగ్ ఆధారిత వార్షిక పాస్‌లను ఆగస్టు 15 నుంచి అందుబాటులోకి తీసుకురానున్నట్లు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తాజాగా ప్రకటించిన సంగతి తెలిసిందే. రూ.3000 చెల్లించి ఈ పాస్‌ను పొందవచ్చని ఆయన 'ఎక్స్ (ట్విట్టర్)' లో వెల్లడించారు. గడ్కరీ చేసిన ఈ పోస్టును రీట్వీట్ చేస్తూ పవన్ కల్యాణ్ పైవిధంగా స్పందించారు. అయితే, ప్రస్తుతం కార్లు, జీపులు, వ్యాన్‌ల వంటి వాణిజ్యేతర వాహనాలకు వర్తించేలా కేంద్రం ప్రకటించిన ఈ పాస్‌కు సంబంధించిన పూర్తిస్థాయి మార్గదర్శకాలు, వర్తించే నిబంధనలు ఇంకా వెలువడాల్సి ఉంది.

మాదకద్రవ్యాలు పూర్తిస్థాయిలో నివారించడమే ప్రధాన లక్ష్యం

రాయల్ జర్నలిజం ప్రతినిధి (బాపట్ల) జూన్ 18 : మాదకద్రవ్యాలను పూర్తిస్థాయిలో నివారించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని చీరాల రైల్వే సీఐ చంద్రశేఖర్ అన్నారు. బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డ్యూడి ఆదేశాల మేరకు, బాపట్ల జిల్లా ఈగల్ టీం ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్ లో రైళ్లు ప్రజల బ్యాగులను రైల్వే, సివిల్ పోలీసులు, ఈగల్ టీం సభ్యులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. బిలాస్పూర్ తిరుపతి రైలును ఆకస్మిక తనిఖీలు నిర్వహించి ఎక్కడ ఎటువంటి మాదకద్రవ్యాలాంటివి కనిపించకపోవడంతో ప్రజల వద్ద ఉన్న బ్యాగులు సూటి కేసులను పోలీసులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైల్వే సీఐ చంద్రశేఖర్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డ్రగ్స్ పై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి పూర్తిస్థాయిలో నివారణ చేయడానికి కృషి చేస్తున్నామని, ఇందులో ప్రజల సహకారం ఎంతో అవసరం అన్నారు. చాలామంది యువత మాదకద్రవ్యాల బారిన పడి జీవితాన్ని పాడు చేసుకుంటున్నారని, తల్లితండ్రులు వారి పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించి వారి నడవడికను గుర్తించాలన్నారు. ఎక్కడైనా ఎవరైనా విద్యార్థులు చిన్నారులు మాదక ద్రవ్యాలు సేవిస్తున్నట్లు మీ దృష్టికి వస్తే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. తమ పిల్లలు కాదుగా తమకు ఎందుకులే అనుకునే భావనతో ప్రజలు ఉండవద్దని రానున్న రోజుల్లో తమ పిల్లలు కూడా డ్రగ్స్ కు అలవాటై ఇబ్బంది పడితే ఆ బాధలు తెలుస్తాయన్నారు. ఇప్పటికే అనేకమందిని గుర్తించి ఈగల్ టీం ఆధ్వర్యంలో వారికి కౌన్సిలింగ్ చేసి యువతలో మార్పు తీసుకు వస్తున్నామని, మాదకద్రవ్యాలు ఎక్కడైనా విక్రయి ఎస్తున్న సేవిస్తున్న తమకు సమాచారం అందించాలని కోరారు. ఈ తనిఖీలలో పట్టణ ఎస్ఐ విజయ్ కుమార్, ఆర్పిఎఫ్ ఎస్సై మనోజ్ కుమార్, జిఆర్పి ఎస్ఐ సరస్వతి, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచండి

ఆరోగ్యవంతులుగా నిలవండి

రాయల్ జర్నలిజం ప్రతినిధి (యద్దనపూడి) జూన్ 18 : నివాస పరిసర ప్రాంతాలలో నీరు నిలవకుండా చూసుకొని ఆరోగ్య వంతులుగా నిలవాలని హెల్త్ అసిస్టెంట్ బి.కోటేశ్వరరావు మండలంలోని అనంతరం గ్రామములో యద్దనపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఫీవర్ సర్వే నిర్వహించారు. యన్.వి.బి.డి. సి.పి పథకం కింద ఈ సర్వే నిర్వహించారు. ప్రతి ఇంటిని సందర్శించిన సిబ్బంది ఇంటి చుట్టుపక్కల ఉన్న పరిసరాలను పరిశీలించి నీళ్లు నిలువ ఉంచుకోకుండా చూసుకోవాలని గృహ దారులకు దారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీళ్లు నిలువ ఉన్నట్లయితే వాటిల్లో దోమలు పెరి అవి కుట్టి అనేక వ్యాదులు వచ్చే అవకాశం ఉంది అన్నారు. దోమ కొట్టడం వల్ల జ్వరాలు మొదలగు వ్యాధులు వచ్చి అనారోగ్యం పాలవుతారు అని చెప్పారు. కాళీ తొట్లు, పాడైన డబ్బాలు, కొబ్బరి బోండాలు తదితరులు ఇంటి చుట్టుపక్కల లేకుండా చూసుకోవాలని కాళీ తొట్టిలో ఇసుక లేదా మట్టితో నింపుకోవాలని గ్రామ ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం ఆశాలు టీ.అనిత, ఓ సుబ్బాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

అంటువ్యాదులు సోకకుండా విద్యార్థులు పరిశుభ్రత పాటించాలి

రాయల్ జర్నలిజం ప్రతినిధి (నిజం పట్నం) జూన్ 18 : అంటువ్యాధులు శోఖకుండా విద్యార్థులు పరిశుభ్రత పాటించాలని ప్రధానోపాధ్యాయులు రమేష్ బాబు అన్నారు. మండలంలోని ప్రజ్ఞం జడ్పీహెచ్ఎస్ స్కూల్ నందు బుధవారం విద్యార్థిని విద్యార్థులకు అతిసారా వ్యాధి గురించి కూచినపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారిచే అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ మురళి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు అతిసారా వ్యాధి నిరోధనకు ప్రతి ఒక్కరు చేతులు శుభ్రం చేసుకుంటూ ఓఆర్ఎస్ ను తాగుతూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు .విద్యార్థిని విద్యార్థులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలు కు సీఎం యాప్ ను ప్రవేశపెట్టిన రాష్ట్ర ప్రభుత్వం

రాయల్ జర్నలిజం ప్రతినిధి (బాపట్ల) జూన్ 18 : బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలులు గురువారం నుంచి జిల్లాలో పునఃప్రారంభించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఆదేశించారు. బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలుపై వ్యవసాయశాఖ, మార్క్ ఫెడ్ అధికారులతో కలెక్టరేట్ ఆవరణలోని ఈటిసి సమావేశ మందిరంలో బుధవారం సమావేశం జరిగింది. పొగాకు ధరలు తగ్గి భయంతో ఆందోళన చెందుతున్న రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని కలెక్టర్ చెప్పారు. వారి ఇబ్బందులను తొలగించేలా ప్రతి ఆకు కొనుగోలు చేస్తామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం అధికారులు పనిచేయాలన్నారు. బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలు చేయడానికి సీఎం యాప్ ను ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. ఇప్పుడు వరకు ఈ క్రాప్, ఏపీ ఏఎంఎస్ లో నమోదైన రైతుల వివరాలను సీఎం యాప్ కు అనుసంధానించాలన్నారు. ప్రతి పొగాకు రైతు వివరాలను యాప్ లో నమోదు చేయాలన్నారు. మార్క్ ఫెడ్ ద్వారా 25 మిలియన్ కేజీలను పొగాకును ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. రైతుల కొరకు పర్చూరులో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, టోల్ ఫ్రీ నెంబర్ అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఇలాంటి పరిస్థితి పునరావృతం గాకుండా ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులను మళ్ళించాలన్నారు. అవగాహనతో వేరొక పంటలు వేసేలా

అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సీఎం యాప్ లో నమోదు చేసిన రైతుల నుంచి మాత్రమే పొగాకును కొనుగోలు చేస్తామని కలెక్టర్ తెలిపారు. రైతుల పేర్లు, పంట, భూమి, ప్రాంతం, సర్వేనెంబర్ లను అనుసంధానించాలన్నారు. ప్రస్తుతం పర్చూరులో రెండు కొనుగోలు కేంద్రాలు, చీరాలలో ఒక కొనుగోలు కేంద్రం ద్వారా మార్క్ ఫెడ్ కొనుగోలులు చేపడుతుందన్నారు. హెచ్ డి ఆర్, హెచ్ డి ఎం రకాలను ఒకే క్యాటగిరీ కిందకు తీసుకుని క్వింటా ధర రూ.12 వేలుగా ధర నిర్ణయించినట్లు చెప్పారు. హెచ్ డి ఎక్స్ రకం పొగాకు క్వింటా ధర రూ.6,000లుగా ప్రభుత్వం నిర్దేశించిందన్నారు. పొగాకు రైతుల పంటల వివరాలు నిక్కచ్చిగా ఉండాలని కలెక్టర్ చెప్పారు. జిల్లా వ్యాప్తంగా 67,132 ఎకరాలలో బ్లాక్ బర్లీ పొగాకు పంట సాగు చేయగా, ఈక్రాప్ లో కేవలం 50,513 ఎకరాలనే నమోదు చేయడమేమిటిని వ్యవసాయ శాఖ అధికారులను నిలదీశారు. కేవలం 28,019 రైతుల వివరాలను మాత్రమే ఈ క్రాప్ లో నమోదు చేయడంపై అసహనం వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో వ్యవసాయశాఖ సిబ్బంది సరిగా పనిచేయడం లేదని మందలించారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ లో తప్పులు తడికలుగా రైతుల వివరాలు నమోదు చేస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. వారంలోగా పొగాకు రైతుల వివరాలను ఆన్ లైన్ లో నిక్షిప్తం చేయాలన్నారు. బ్లాక్ బర్లీ సాగుతో తీవ్రంగా నష్ట పోతున్న రైతులను ఆదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వచ్చిందని పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు తెలిపారు. రైతు ప్రభుత్వం కావడంతో పొగాకును రాష్ట్ర ప్రభుత్వం తొలిసారిగా కొనుగోలు చేస్తుందన్నారు. పొగాకు కొనుగోలుకు రూ.300 కోట్ల నిధులను ప్రభుత్వం కేటాయించిందన్నారు. 25 మిలియన్ కేజీలను కొనుగోలు చేయాలని లక్ష్యాలను నిర్దేశించిందన్నారు. ప్రభుత్వం ఆలోచనలు కనుగుణంగా పనిచేయాలన్నారు. రైతు ప్రయోజనాల కోసం ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందన్నారు. మార్క్ ఫెడ్ ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేస్తున్న పొగాకును వేర్ హౌసింగ్ కార్పొరేషన్ గోదామలలో భద్రపరుస్తున్నట్లు చెప్పారు. రైతులకు మేలు చేయాలనే ఉద్దేశంతో పొగాకును ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. రైతులకు ఎలాంటి సమస్యలు రాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. రైతులకు మేలు చేయాలని ఉద్దేశంతో సహకరించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామకృష్ణ, మార్క్ ఫెడ్ అధికారి కరుణశ్రీ, మార్కెటింగ్ శాఖ అధికారి రమేష్ బాబు, వ్యవసాయ, మార్కె ఫెడ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎం గోదాముసు పరిశీలన
పరిశీలించిన జిల్లా కలెక్టర్ వెంకట మురళి

రాయల్ జర్నలిజం ప్రతినిధి (బాపట్ల) జూన్ 18 : త్రైమాసిక సాధారణ పరిశీలనలో భాగంగా ఈవీఎం గోదామును బాపట్ల జిల్లా కలెక్టర్ వెంకట మురళి బుధవారం తనిఖీ చేశారు.స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటుచేసిన ఈవీఎం గోదాము భద్రతను అధికారులు,పలు రాజకీయ పార్టీల నాయకులతో కలిసి పరిశీలించారు. గోదాములో నియోజకవర్గాల వారీగా ఈవీఎం, వివిపాట్స్ యంత్రాలను భద్రపరిచిన తీరును పరిశీలించారు. సీసీ కెమెరాల పనితీరు, భద్రత ఏర్పాట్లపై ఆయన ఆరా తీశారు. పోలీసుల భద్రత, సందర్శన దస్త్రాన్ని పరిశీలించారు. పోలీసుల నిరంతర నిఘా ఉండాలని ఆయన ఆదేశించారు. ఆయన వెంట జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, బాపట్ల ఆర్డిఓ పి గ్లోరియా, బిజెపి నాయకులు రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు డి రవి, బి.ఎస్.పి నాయకులు జి రాజారావు, సిపిఎం నాయకులు కె శరత్, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు బాలాజీ రెడ్డి, వైసీపీ నాయకులు ఐ మాల్యాద్రి, తహసిల్దార్ సలీమా, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు షేక్ షఫీ, తదితరులు పాల్గొన్నారు.

గూడా వెంకట రామారావు, సరస్వతి ల జ్ఞాపకార్థం
ఆర్టీసీ బస్టాండ్ లో రెండు హెవీ డ్యూడీ ఫ్యాన్లు ఏర్పాటు



రాయల్ జర్నలిజం ప్రతినిధి (ఇంకొల్లు) జూన్ 18 : ఆర్టీసీ సంస్థ వారు ప్రయాణికులకు మరిన్ని సేవలు అందించాలని ఇంకొల్లు మండల ప్రయాణికుల సంఘం అధ్యక్షులు అన్నం బొట్ల మోహన్ కృష్ణ అన్నారు. ప్రయాణికుల సంఘం అధ్యక్షులు మోహన్ కృష్ణ ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండ్ లో ప్రయాణికుల సౌకర్యార్థం రెండు హెవీ డ్యూడీ ఫ్యాన్లు బిగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామానికి చెందిన గూడా వెంకట రామారావు సరస్వతి గార్ల జ్ఞాపకార్థం మనవరాలు పూజిత, సరస్వతీలు రూ.20వేల విలువైన రెండు హెవీ డ్యూటీ ఫ్లాన్లను ఆర్టీసీ సంస్థకు అందించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా చీరాల డిఎం జంజనం శ్యామల దాతలకు కృతజ్ఞతలు తెలిపారు ప్రయాణికులకు మెరుగైన సేవలు కల్పించడమే లక్ష్యంగా ఆర్టీసీ సమస్త పని చేస్తుంది అన్నారు.

చివరి ఆకు వరకు కొనుగోలు చేసే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటాంది

బర్లీ పొగాకు కొనుగోలు.. పున ప్రారంభం : కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించనున్న మంత్రి అచ్చెన్న

రాయల్ జర్నలిజం ప్రతినిధి(పర్చూరు) నల్లబర్లీ పొగాకు రైతులకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని దేశంలో ఎక్కడా లేనివిధంగా తొలిసారి ప్రభుత్వం కీలక , చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. రైతులపై ప్రేమ ఆప్యాయత ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతుల కష్టాలపై స్పందించారని పేర్కొన్నారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొని ఒక కీలక నిర్ణయాన్ని తీసుకొని మార్క్ ఫైడ్ ద్వారా ప్రభుత్వమే పొగాకు కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకున్నారని పేర్కొన్నారు. ఈనెల 19వ తేదీన ఉదయం 10 గంటలకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు కింజరాపు అచ్చెన్నాయుడు పర్చూరు మార్కెట్ యార్డులోని కొనుగోలు కేంద్రంలో పొగాకును పున ప్రారంభిస్తారని వెల్లడించారు. ప్రభుత్వం తీసుకున్న ఈ కీలక నిర్ణయంతో అన్నదాతల్లో ఆనందం వెల్లి విరుస్తుందన్నారు.

అధినేతను ఒప్పించి...అన్నదాతలకు ఆప్తుడు...

రైతులు పడుతున్న ఇబ్బందుని గమనించిన ఎమ్మెల్యే ఏలూరి గత నెల రోజులుగా కష్టాలను ప్రభుత్వానికి ముఖ్యమంత్రికి విన్నవించారు. రైతులను ఆదుకునేలా ముఖ్యమంత్రి చంద్రబాబు

ను ఒప్పించి దాతలకు "సాంబన్న"అన్నగా నిలిచాడు. అన్నదాతల ఆప్తుడిగా రైతులకు అనునిత్యం ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అండగా నిలుస్తున్నారు. నల్లబర్లీ రైతుల సమస్యలపై ఎమ్మెల్యే ఏలూరి అహర్నిశలు శ్రమించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ రాజశేఖర్ కమిషనర్ ఢిల్లీ రావు లకు సమస్య తీవ్రతను వివరించారు. ఎమ్మెల్యే ఏలూరి అభ్యర్థన మేరకు గుంటూరులో మంత్రి అచ్చెన్న అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. వ్యవసాయ ప్రిన్సిపల్ సెక్రెటరీ రాజశేఖర్ కమిషనర్ ఢిల్లీ రావు క్షేత్రస్థాయిలో పొగాకు నిల్వలను పరిశీలించారు. తర్వాత కొనుగోలు సమస్యపై ప్రత్యేక మోనిటరింగ్ సెల్ ను ఏర్పాటు చేశారు. రైతు కష్టాలను కంపెనీల తీరును ఎమ్మెల్యే ఏలూరి నేరుగా ప్రభుత్వానికి విన్నవించారు. స్పందించిన ప్రభుత్వం క్యాబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తో పాటు విద్యుత్ శాఖ మంత్రి రవికుమార్లు పంటలను పరిశీలించి రైతులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ పరిణామాల నేపథ్యంలో ఎమ్మెల్యే ఏలూరి అందించిన నివేదికకు సీఎం చంద్రబాబు స్పందించారు. మార్కెఫెడ్ ద్వారా పొగాకు కొనుగోలుకు ప్రభుత్వం ప్రభుత్వం సిద్ధం చేసింది.

ప్రభుత్వం కీలక నిర్ణయం...

బర్లీ పొగాకు కొనుగోలు చేయాలని ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇందుకోసం 300 కోట్ల రూపాయలను ప్రభుత్వం కేటాయించింది. ప్రతి రైతు చివరి పంట వరకు కొనుగోలు చేసేలా ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది. గ్రేడ్ వన్ 12000, గ్రేడ్ 2 రకం 6000 చొప్పున కొనుగోలు చేసేందుకు ఆదేశాలు జారీ చేసింది.

రైతుల్లో ఆనందం... సీఎంకు ధన్యవాదాలు...

తీవ్ర ఇబ్బందుల్లో ఉన్న పొగాకు రైతులు ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకోవడంతో రైతుల్లో ఆనందం వెల్లి విరిసింది. పర్చూరులో రైతులు ముఖ్యమంత్రి చంద్రబాబు, వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, ప్రిన్సిపల్ సెక్రటరీ రాజశేఖర్, కమిషనర్ ఢిల్లీ రావు లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి అచ్చెన్న కు ఘనస్వాగతం పలికేందుకు రైతులు పెద్ద ఎత్తున ఏర్పాటు చేస్తున్నారు. పర్చూరులోని వై జంక్షన్ నుంచి మార్కెట్ యార్డ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించేందుకు రైతులు విస్తృత ఏర్పాటు చేస్తున్నారు.

సంగీతరావు మరణం పార్టీకి తీరని లోటు

రాయల్ జర్నలిజం ప్రతినిధి (కొల్లూరు) జూన్ 18 : తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు సంగీతరావు మరణం పార్టీకి తీరని లోటని వేమూరు శాసనసభ్యులు నక్క ఆనందబాబు అన్నారు. కొల్లూరు మండలం తాడిగిరిపాడు గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు సంగీతరావు (74) మరణించిన వార్త తెలుసుకున్న శాసనసభ్యులు తాడిగిరిపాడు గ్రామానికి చేరుకొని పార్థివదేహానికి నివాళులర్పించారు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అన్ని విధాల పార్టీ సంగీతరావు కుటుంబానికి అండగా ఉంటుందని చెప్పారు. నివాళులర్పించిన వారిలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

18 ఏళ్ల తర్వాత పంబ గణపతి ఆలయంలో అష్టబంధ కలశం

(-పంబ)

పంబ గణపతి ఆలయంలో జూన్ 18, 19, 20 తేదీల్లో అష్టబంధ కలశ పూజలు జరుగుతాయి. జూన్ 20వ తేదీ ఉదయం 10.15 నుంచి 11 గంటల మధ్య అష్టబంధన కలశాన్ని నిర్వహిస్తారు. శబరిమల తంత్రి కందరు రాజీవరు కందారు బ్రహ్మదత్తన్, ప్రధాన అర్చకులుగా మేల్శాంతీలు మాధవన్ పొట్టి, ప్రదీప్ నంబూతి వ్యవహరిస్తారు. 18 ఏళ్ల తర్వాత పంప గణపతి ఆలయంలో అష్టబంధ కలశాన్ని నిర్వహిస్తున్నారు.జూన్ 18వ తేదీ సాయంత్రం ఆచార్యులు వస్తారు, శుద్ధి కార్యక్రమాలు (గణపతి పూజ, ప్రసాద శుద్ధి, రక్షోఘ్న హోమం, వాస్తు హోమం, వాస్తు బలి, వాస పుణ్యాహం, వాస్తు కలశం, రక్ష కలశం)ఈ క్రింది వేడుకలు జరుగుతాయి: 19వ తేదీ ఉదయం గణపతి హోమం, బింబ శుద్ధి క్రియలు (చతుర్ శుద్ధి, ధార, పాకం, పంచగవ్యం, నవకం) మరియు జలద్రోణి పూజ, కుమదేశ కర్మారి పూజ, బ్రహ్మకలశ పూజ, పరికలశ పూజ, ఆదివాస హోమం నిర్వహిస్తారు.జూన్ 20న ఉషపూజ, మరపాణి, అష్ట బంధ లేపనం, బ్రహ్మ కలశాభిషేకం, పరి కలశాభిషేకం, ప్రసన్న వంటి కార్యక్రమాలు ఉంటాయి. గణపతి హోమం కలశతింకల్ సమయంలో పూజ. అష్ట బంధం యొక్క మూడు రోజులలో భక్తులు పూజలను స్వయంగా చూసే మరియు తాకే అవకాశం ఉంటుంది.

రాయల్ జర్నలిజం ROYAL JOURNLISAM

కూతుర్ని కిడ్నాప్ చేసిన తల్లిదండ్రులు.. సినిమాను మించి ట్విస్ట్‌లు, కారణం తెలిస్తే!

అనంతపురం: అనంతపురం జిల్లాలో ఓ టీచర్ కిడ్నాప్ కలకలం రేపింది. భర్తతో వెళుండగా తల్లిదండ్రులు, సొంత కుటుంబ సభ్యులే అడ్డగించి కిడ్నాప్ చేశారు. ఆస్తి కోసమే కన్న కూతురిని చిత్రహింసలు పెట్టారు. అసలు మారుతమ్మను ఎందుకు కిడ్నాప్ చేశారు?. ఆమెకు కుటుంబంతో ఉన్న గొడవలేంటి? ఈ కిడ్నాప్ వెనుక ఉన్న అసలు కారణాలు తెలిస్తే షాక్ అవుతారు. పోలీసులు కేసును ఛేదించి నిందితులను అరెస్ట్ చేశారు.ఓ టీచర్ కిడ్నాప్ అయ్యారు.. భర్తతో బైక్‌పై వెళుతుండగా అడ్డగించి బలవంతంగా వాహనంలో ఎక్కించుకుని తీసుకెళ్లారు. వెంటనే పోలీసులు రంగంలోకి దిగారు.. ఆమె కోసం గాలించి నిందితుల్ని పట్టుకున్నారు. అయితే ఆమెను కిడ్నాప్ చేసింది ఎవరో తెలిసి పోలీసులే అవాక్కయ్యారు.. అనంతపురం జిల్లాలో జరిగిన ఈ ఘటనలో సినిమాను మించిన ట్విస్ట్‌లు బయటపడ్డాయి. బెళుగుప్ప మండలం తగ్గుపర్తికి చెందిన మారుతమ్మ ఉపాధ్యాయిని.. కంబదూరు మండలం కురాకులపల్లి ప్రాథమిక పాఠశాలలో పని చేస్తున్నారు. అయితే మారుతమ్మ సంపాదనపై తల్లిదండ్రులతో పాటు సోదరుడు, సోదరి, ఆమె భర్త ఆధారపడి ఉన్నారు. ఆమెకు పెళ్లి విషయంలో తల్లిదండ్రులు పట్టించుకోలేదు.. తన వివాహం విషయాన్ని ఎన్నోసార్లు ప్రస్తావించినా స్పందించలేదు.మారుతమ్మ పేరు మీద అనంతపురంలో ఓ ఇంటితో పాటుగా 15 తులాల బంగారం కూడా ఉంది. ఒకవేళ ఆమెకు పెళ్లి చేస్తే తమకు ఆధారం లేకుండా పోతుందని ఆ కుటుంబం ఆలోచించింది. టీచరమ్మకు ఆమె చెల్లెలు భర్తతో బలవంతంగా పెళ్లి చేయాలని ప్లాన్ చేశారు. ఇంతలో మారుతమ్మ తగ్గుపర్తికి చెందిన ఎర్రిస్వామితో పరిచయం ఏర్పడి ప్రేమగా మారింది. విచిత్రంగా ఆయనకు అప్పటికే వివాహమై ఇద్దరు పిల్లలు ఉన్నారు. అయితే తన తల్లిదండ్రులు, సోదరుడు, సోదరి, ఆమె భర్త.. తన ఆస్తి, సంపాదనపై కన్నేశారని తెలుసుకున్నారు. మూడు వారాల క్రితం ప్రేమించిన వ్యక్తిని పెళ్లి చేసుకున్నారు. మారుతమ్మ ప్రేమ వివాహం చేసుకోవడాన్ని తల్లిదండ్రులు, కుటుంసభ్యులు తట్టుకోలేకపోయారు. మారుతమ్మ ఆస్తిని ఎలాగైనా రాయించుకోవాలని ఆమె తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు కలిసి ఓ ప్లాన్ వేశారు.మారుతమ్మ ఈనెల 12న భర్తతో కలిసి బైక్‌పై వెళుతుండగా.. కోటగుడ్డం దగ్గర ఆమె తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు కారులో వెళ్లి అడ్డగించారు. భర్తను పక్కకు తోసేసి బొలెరో వాహనంలో మారుతమ్మను ఎక్కించుకుని అక్కడ నుంచి పారిపోయారు. వెంటనే ఆమె భర్త కంబదూరు పోలీసు స్టేషన్‌లోతన భార్యను కిడ్నాప్ చేశారని ఫిర్యాదు చేశారు. వెంటనే పోలీసులు రంగంలోకి దిగి టీమ్‌లుగా ఏర్పడి గాలింపు చేపట్టగా.. మూడు రోజులైనా ఆచూకీ దొరకలేదు. మారుతమ్మను బెంగళూరులోని బంధువు అయిన బాబు ఇంట్లో ఉన్నట్లు గుర్తించారు. ఈలోపు ఆమెను తాళ్లతో కట్టి, రెండు చేతులను కత్తితో కోసి మూడు రోజుల పాటు చిత్రహింసలు పెట్టారు.మారుతమ్మ ఆ చిత్రహింసల్ని భరించలేక చెల్లెలి భర్తతో పెళ్లికి ఒప్పుకుంది. దీంతో వారంతా బొలెరో వాహనంలో బెంగళూరు నుంచి బయల్దేరి వస్తుండగా పోలీసులకు సమాచారం వచ్చింది. వెంటనే డీఎస్పీ ఆధ్వర్యంలో పోలీసులు కళ్యాణదుర్గం శివారులోని మల్లాపురం బైపాస్ దగ్గర నిఘా పెట్టి అరెస్ట్ చేశారు. మారుతమ్మ కిడ్నాప్‌కు కిడ్నాప్‌కు కారణమైన తల్లిదండ్రులు ఆనంద్, శ్యామలమ్మతో పాటుగా తమ్ముడు, చెల్లెలు మహాలక్ష్మి, మరిది ఎల్లప్ప, బంధువులైన మరో ఐదుగుర్ని అదుపులోకి తీసుకున్నారు. బెంగళూరులో మారుతమ్మను బంధించిన ఇంటి యజమాని బాబు పరారీలో ఉన్నాడన్నారు. వీరందరిపై కసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు పోలీసులు. తల్లిదండ్రులు కుటుంబసభ్యులతో కలిసి కూతుర్ని కిడ్నాప్ చేయడం కలకలం రేపింది.

తెలంగాణ పల్లెలకు మహర్దశ..

హైదరాబాద్: తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లకు మహర్దశ పట్టనుంది. హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ విధానంపై రెండు రోజుల్లో మార్గదర్శకాలు జారీ చేస్తామని మంత్రి సీతక్క తెలిపారు. ఈ విధానంలో 18,472 కి.మీ. రోడ్లు అభివృద్ధి చేయాలని, తొలి విడతలో 7,947 కి.మీ. రోడ్లకు 15 రోజుల్లో టెండర్లు వేయాలని ఆదేశించారు. అలాగే 93 వేల మంది గ్రామస్థాయి ఉద్యోగులకు గ్రీన్‌ఛానెల్ ద్వారా జీతాలు, పెండింగ్ బిల్లులు త్వరలో విడుదల చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.తెలంగాణ పల్లెలకు మహర్దశ పట్టనుంది. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల అభివృద్ధికి కీలకమైన అడుగులు పడుతున్నాయి. గ్రామీణ రోడ్ల నిర్మాణానికి చేపట్టనున్న హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ విధానంపై రెండు రోజుల్లో మార్గదర్శ కాలను జారీ చేస్తామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి సీతక్క ప్రకటించారు. మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల అనుభవాలను సమగ్రంగా అధ్యయనం చేసి తెలంగాణలో ఈ 'హ్యామ్' విధానాన్ని పకడ్బందీగా అమలు చేస్తామని ఆమె స్పష్టం చేశారు. 'హ్యామ్' రోడ్ల నిర్మాణం, ఇందిరా మహిళాశక్తి, స్త్రీ నిధి, మిషన్ భగీరథ, ఉద్యోగుల పెండింగ్ సమస్యలపై అధికారులతో మంగళవారం మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు.'హ్యామ్' విధానం ద్వారా గ్రామీణ రోడ్లకు మహర్దశ పడుతుందని, ప్రతి పల్లెలో రోడ్లు అందుబాటులోకి వస్తాయని మంత్రి స్పష్టం చేశారు. మొత్తం 18,472 కిలోమీటర్ల మేర రోడ్లను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఇందులో భాగంగా మొదటి విడతలో 7,947 కిలోమీటర్ల మేర రోడ్లను నవీకరించాలని ప్రణాళిక రూపొందించినట్లు వెల్లడించారు. ఈ పనులకు సంబంధించి 15 రోజుల్లో టెండర్లు వేసేలా అధికారులు కార్యాచరణ రూపొందిం చాలని మంత్రి ఆదేశించారు. కాగా, పల్లెల్లో రహదారుల నిర్మాణంతో గ్రామాల రూపురేఖలు మారిపోనున్నాయి. స్థానికంగా భూములకు రెక్కలు రానున్నాయి.ఇక తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యోగుల సమస్యలను ఎన్నో పరిష్కరించామని మంత్రి సీతక్క గుర్తుచేశారు. 93 వేల మంది గ్రామస్థాయి ఉద్యోగులకు గ్రీన్‌ఛానెల్ ద్వారా ప్రతినెలా జీతాలు చెల్లిస్తున్నామని పేర్కొన్నారు. ఎంపీడీవోల బదిలీల దస్త్రం ముఖ్యమంత్రి వద్ద, వారి వాహనాల అద్దెభత్యం ఫైల్ ఆర్థికశాఖ వద్ద ఉన్నాయని, త్వరలోనే వీటికి అనుమతులు వస్తాయని ఆమె హామీ ఇచ్చారు. ఈ ఏడాది ప్రతి మండలానికి 2 చొప్పున రాష్ట్రవ్యాప్తంగా 1,440 గ్రామ పంచాయతీ భవనాలను, 1,440 అంగన్‌వాడీ భవనాలను నిర్మిస్తామని వెల్లడిం చారు.మరోవైపు పంచాయతీల్లో అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను త్వరలో విడుదల చేస్తామని మంత్రి సీతక్క హామీ ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన రోడ్డు సౌకర్యాలు కల్పించడం ద్వారా ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడటమే కాకుండా, స్థానిక ఆర్థిక వ్యవస్థల అభివృద్ధికి కూడా 'హ్యామ్' విధానం దోహదపడుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

కొడాలి నాని ఎక్కడ - క్లారిటీ ఇచ్చిన పోలీసులు..!

అమరావతి :మాజీ మంత్రి కొడాలి నాని ఎక్కడ. వైసీపీ నేత కొడాలి నానిని కోల్ కతాలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారనే వార్తలు ప్రచారంలోకి వచ్చాయి. ఇప్పటికే లుక్ ఔట్ నోటీసులు జారీ కావటంతో కోల్ కతా విమానాశ్రయంలో కొడాలి నాని ని అదుపులోకి తీసుకున్నట్లు ప్రచారం సాగింది. వీటి పైన అటు పోలీసు వర్గాలు.. ఇటు కొడాలి నాని స్పష్టత ఇచ్చారు. దీంతో, కొడాలి నాని గురించి సోషల్ మీడియా లో జరుగుతున్న ప్రచారం పైన స్పష్టత వచ్చింది.కొడాలి నానిని అదుపులోకి తీసుకున్నారన్న ప్రచారం వేళ... పోలీసు వర్గాలు స్పష్టత ఇచ్చాయి. కొడాలి నాని కోల్‌కతాలో అరెస్ట్ చేశామన్న ప్రచారంలో నిజం లేదని పోలీసు వర్గాలు తేల్చి చెప్పాయి. అదే విధంగా కొడాలి నాని పైన జరుగుతన్న ప్రచారం వేళ ఆయన సన్నిహితులు స్పందించారు. కొడాలి నాని హైదరాబాద్ లోనే ఉన్నారని..అసలు కొడాలి నానికి పాస్ పోర్టు కూడా లేదని చెప్పుకొచ్చారు. దీంతో, కొడాలి నాని పైన వస్తున్న ప్రచారం పై క్లారిటీ వచ్చింది. కాగా, పీ పోలీసులు కొడాలి నాని పైన పలు కేసులు నమోదు చేసారు. వైసీపీ హయాం లో కొడాలి నాని అక్రమాలకు పాల్పడ్డారనే ఫిర్యాదులు ఉన్నాయి. కూటమి అధికారం లోకి వచ్చిన తరువాత కొడాలి నాని పైన కేసులు నమోదయ్యాయి. కొడాలి నాని న్యాయస్థానాలను ఆశ్రయించారు.ఆ తరువాత అనారోగ్య సమస్యలతో కొడాలి నాని ఆస్పత్రిలో చేరారు. ముంబాయి లోని ఆస్పత్రిలో నానికి బైపాస్ సర్జరీ చేసారు. క్రమేణా కోలుకుంటున్న కొడాలి నాని కొద్ది రోజులు గా తిరిగి వ్యక్తిగత కార్యక్రమాలకు హాజరు అవుతున్నారు. కొద్ది రోజుల క్రితం ఒక వివాహ వేడుకలో నాని హాజరైన ఫొటో లు వైరల్ అయ్యాయి. అదే సమయం లో కొడాలి నాని పైన లుకౌట్ నోటీసులు జారీ అయ్యాయి. ఇక.. ప్రస్తుతం ఆపరేషన్ తరువాత విశ్రాంతిలో ఉన్న నాని పైన జరుగుతున్న ప్రచారం పైన అధికారికంగా స్పష్టత వచ్చింది. నాని మరి కొంత కాలం విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచన చేసినట్లు ఆయన కుటుంబ సభ్యులు వెల్లడించారు.

గో సంరక్షణ కోసం తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం.. 100 ఎకరాలకు తగ్గకుండా

హైదరాబాద్: వేములవాడ ఆలయంలో గోవుల మరణాలు కలకలం రేపడంతో రేవంత్ సర్కార్ స్పందించింది. గోవుల సంరక్షణకు సమగ్ర విధానం రూపొందించాలని అధికారులను ఆదేశించింది. ఇతర రాష్ట్రాల్లోని విధానాలను అధ్యయనం చేయడానికి కమిటీని నియమించారు. గోవుల సంరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఎంత ఖర్చయినా వెనకాడవద్దని సీఎం అన్నారు. వేములవాడలో వంద ఎకరాల్లో గోశాల నిర్మించాలని ఆదేశించారు. దీని కోసం ముగ్గురు సభ్యులతో ఓ కమిటీని ఏర్పాటు చేశారు. గో సంరక్షణకు వేరే రాష్ట్రాల్లో అమలవుతున్న విధానాలను పరిశీలించాలని తెలిపారు.వేములవాడ ఆలయంలో గోవుల వరుస మృతి రాష్ట్రంలో కలకలం రేపింది. ఈ విషయంపై భక్తులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. గోవుల సంరక్షణకు సమగ్ర విధానం రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గో సంరక్షణ కోసం.. వేరే రాష్ట్రాల్లో అమలు చేస్తున్న విధానాలను అధ్యాయనం చేయాలని సూచించారు. ఇందుకోసం ముగ్గురు అధికారులతో కూడిన ఓ కమిటీని నియమించారు. దీనిలో పశుసంవర్ధక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, వ్యవసాయ శాఖ కార్యదర్శి, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి సభ్యులుగా ఉన్నారు.తెలంగాణలో గో సంరక్షణకు తీసుకోవాల్సిన చర్యల గురించి చర్చించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం తన నివాసంలో మంత్రి వాకిటి శ్రీహరితో పాటు ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. మన సంస్కృతిలో గోవులకు ఎంతో ప్రాధాన్యం ఉందని.. వాటి సంరక్షణకు ఎంత ఖర్చయినా వెనకాడవద్దని.. గోవుల సంరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. భక్తుల మనోభావాలను దృష్టిలో ఉంచుకుని గోవుల సంరక్షణకు విధివిధానాల రూపకల్పన చేయాలని సీఎం రేవంత్ అధికారులకు సూచించారు.వేములవాడలో గత కొన్నాళ్లుగా గోవులు మృత్యువాతపడుతూ వస్తోన్న సంగతి తెలిసిందే. దీనిపై పెద్ద ఎత్తున ఆందోళన వ్యక్తం కావడంతో.. రాష్ట్రంలో కోడె మొక్కులు చెల్లించే ఆలయాలైన వేములవాడ, యాదగిరిగుట్టతో పాటుగా.. హైదరాబాద్ నగర సమీపంలోని ఎనికేపల్లి, పశు సంవర్ధక శాఖ విశ్వవిద్యాలయం దగ్గరలో ముందుగా నాలుగు గోశాలలు నిర్మించాలని ఆదేశాలు జారీ చేశారు. అంతేకాక ఆయా ఆలయాల్లో భక్తులు సమర్పించే కోడెలపట్ల ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని సీఎం రేవంత్ అధికారులకు సూచించారు. అలానే వేములవాడ సమీపంలో వంద ఎకరాలకు తక్కువ కాకుండా గోశాల నిర్మాణం చేపట్టాలని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.వేములవాడ వంటి ఆలయాల్లో.. నిత్యం భక్తులు పెద్ద సంఖ్యలో గోవులను దానం చేస్తుంటారని.. అందుకు తగ్గట్టుగా స్థల విస్తీర్ణం లేకపోవడం, ఇతర సమస్యలతో.. గోవులు చనిపోతన్నాయని సీఎం రేవంత్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యలను పరిష్కరించడమే కాక గోవుల సంరక్షణ కోసం రాష్ట్రంలోని నాలుగు ప్రదేశాల్లో.. సౌకర్యవంతంగా.. అన్ని వసతులతో గోశాలలు నిర్మించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు.

హైదరాబాద్‌లో బోనాల సందడి.. తొలి బోనం ఎప్పుడంటే..?

హైదరాబాద్: హైదరాబాద్‌లో బోనాల పండగ సందడి మ్నొదలైంది. నెల రోజుల పాటు డప్పు చప్పుళ్లు, పోతురాజుల ఆటలతో కోలాహలంగా మారనుంది. జూన్ 26న ఆషాఢ మాసం బోనాలు ప్రారంభం కానున్నాయి. గోల్కొండ నుంచి తొలి బోనం ప్రారంభం కానుంది. ఈ మేరకు బోనాల ఏర్పాట్లుపై మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు.జూన్ 26న ప్రారంభమయ్యే ఆషాఢ మాస గోల్కొండ బోనాల ఏర్పాట్లపై మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్షించారు. భక్తులకు అసౌకర్యం లేకుండా ఉత్సవాలు నిర్వహించాలని, అధికారులు బాధ్యతగా పని చేయాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి రేవంత్ నిధులు కేటాయించారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా పర్యాటకులు పాల్గొనేలా చూడాలని, సమాచార ప్రసార శాఖ చరిత్రను తెలియజేయాలని సూచించారు. పోలీసులు భద్రత, జీహెచ్ఎంసీ శానిటేషన్, తాగునీరు, నిరంతర విద్యుత్, హెల్త్ క్యాంపులు, షీ టీమ్స్, ఫైర్ భద్రత, ఆర్టీసీ బస్సుల ఏర్పాటుకు ఆదేశాలిచ్చారు. ప్రజల సహకారంతో వేడుకలు విజయవంతం చేయాలని కోరారు.హైదరాబాద్ నగరంలో బోనాల సందడి షురూ అయింది. ఆషాఢ మాస బోనాలు ఈ నెల 26న గోల్కొండ బోనాలతో ఘనంగా ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో బోనాల ఏర్పాట్లపై మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. హైదరాబాద్ షాన్ అయిన గోల్కొండ నుంచే తొలి బోనం ప్రారంభమవుతుందని.. ఆషాఢ మాసం నెల రోజుల పాటు ఈ బోనాలు జరుగుతాయని మంత్రి వెల్లడించారు. ఈ సందర్భంగా అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. గతంలో జరిగిన లోటుపాట్లు పునరావృతం కాకుండా, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉత్సవాలు నిర్వహించాలన్నారు. అమ్మవారికి సేవ చేసుకునే అవకాశం దొరికిందని, దీన్ని బాధ్యతగా భావించి అధికారులు అంకితభావంతో పనిచేయాలని సూచించారు.ముఖ్యమంత్రి రేవంత్ ఇప్పటికే బోనాల ఉత్సవాలకు నిధులు కేటాయించారని మంత్రి తెలిపారు. తెలంగాణలో సమృద్ధిగా వర్షాలు కురిసి, పాడి పంటలు, వ్యాపారాలు అభివృద్ధి చెందాలని భక్తులు అమ్మవారిని ప్రార్థించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా పర్యాటకులు గోల్కొండలో జరిగే తొలి బోనం ఉత్సవాలలో పాల్గొనేలా చేయాలని, సమాచార ప్రసార శాఖ బోనాల ఉత్సవాల చరిత్రను ప్రజలకు తెలియజేయాలని ఆదేశించారు. గోల్కొండ బోనాలకు సంబంధించి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని, ముఖ్యంగా కోట కింద భక్తుల క్యూ ఎక్కువగా ఉండే ప్రదేశాలలో బారికేడ్లు ఏర్పాటు చేసి జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.+ఎవీజ శానిటేషన్ సిబ్బందిని అందుబాటులో ఉంచాలని, తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని సూచించారు. నిరంతర విద్యుత్ సరఫరా అందించాలని, అదనంగా జనరేటర్లు ఏర్పాటు చేయాలన్నారు. హెల్త్ క్యాంపులు, అంబులెన్స్‌లను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. షీ టీమ్‌లను ఏర్పాటు చేసి మహిళలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పర్యవేక్షణ చేయాలన్నారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా ఫైర్ విభాగం అప్రమత్తంగా ఉండాలని, అగ్నిమాపక వాహనాలను సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు. గోల్కొండకు నగరం నలుమూలల నుంచి ఆర్టీసీ బస్సులు ఏర్పాట్లు చేయాలన్నారు.బోనాల ఉత్సవాలు విజయవంతం చేయడానికి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుందని దీనికి ప్రజల సహకారం కూడా ఎంతో అవసరమని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. అమ్మవారి ఆశీర్వాదం అందరిపై ఉండాలని కోరుకుంటూ.. రాజకీయాలకు, కులాలకు, మతాలకు అతీతంగా హైదరాబాద్ ప్రపంచ వ్యాప్తంగా తెలిసేలా ఆషాఢ మాస బోనాల వేడుకలు జరగాలని ఆకాంక్షించారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM

పీసీసీ చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్‌కు కేటీఆర్ లీగల్ నోటీసులు..

హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్ పేరుతో టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ చేసిన ఆరోపణలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో తనపై అసత్య ఆరోపణలు చేశారంటూ మహేశ్‌కుమార్ గౌడ్‌కు లీగల్ నోటీసులు పంపించారు. అధికారంలోకి వచ్చాక హామీలు అమలు చేయడం చేతకాని కాంగ్రెస్ సర్కారు.. వైఫల్యాలను కప్పిపుచ్చేందుకు ఫోన్ ట్యాపింగ్‌ను తెరపైకి తెచ్చి రాద్ధాంతం చేస్తోందని మండిపడ్డారు. ఎలాంటి సాక్ష్యాధారాలు లేకుండా తమపై, పార్టీ నేతలపై దిగజారుడు వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటన్నారు. అసత్య ఆరోపణలపై బేషరతుగా మహేశ్‌కుమార్ గౌడ్ క్షమాపణ చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. చట్టాలను గౌరవించే వ్యక్తులుగా అక్రమంగా పెట్టిన కేసుల విచారణకు కూడా హాజరై సహకరించామని తెలిపారు.ఆరు గ్యారెంటీలు, 420 హామీలను పూర్తిగా గాలికి వదిలేసి ఫోన్ ట్యాపింగ్ పేరుతో ఇష్టారీతిన కామెంట్స్ చేస్తే సహించే ప్రసక్తే లేదని హెచ్చరించారు. అడ్డగోలుగా మాట్లాడితే బీఆర్ఎస్ శ్రేణులు కూడా చూస్తూ ఊరుకోబోవని స్పష్టం చేశారు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అత్యంత అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ నేతలకు ప్రజాక్షేత్రంలో గుణపాఠం తప్పదన్నారు కేటీఆర్. స్థానిక ఎన్నికల్లో ప్రజల్ని తప్పుదోవ పట్టించాలనే దురుద్దేశంతోనే మరోసారి ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని తెరపైకి తెచ్చారని.. కానీ.. ఇలాంటి కేసులతో ఒరిగేదేమీ లేదని స్పష్టం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి, టీ.పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ అబద్ధాలు చెప్పడంలో పోటీ పడుతున్నట్టు కనిపిస్తోందన్నారు. కేవలం రాజకీయంగా పబ్బం గడుపుకునేందుకు చేసే వ్యాఖ్యలపై మహేష్ కుమార్ గౌడ్ లాంటివారిని కోర్టులకు ఈడుస్తామని కేటీఆర్ హెచ్చరించారు. ఇప్పటికైనా అటెన్షన్ డైవర్షన్ డ్రామాలను పక్కన బెట్టి.. పరిపాలనపై దృష్టి పెట్టి, ప్రజలకు మంచి చేసే అంశాలపై ఫోకస్ చేయాలని కేటీఆర్ హితవు పలికారు.

ఆశ్చర్యంగా నెమలి ప్రవర్తన

అశ్వారావుపేట : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం బండారుగూడెం గ్రామ సమ్మక్క సారలమ్మ ఆలయం వద్ద కనిపించే ఓ నెమలి భక్తులను విశేషంగా ఆకర్షిస్తోంది. ప్రతిరోజూ ఉదయం ఎనిమిది గంటలకు ఆలయానికి చేరుకొని.. సాయంత్రం నాలుగు గంటలకు తిరిగి అడవికి వెళ్లిపోతుంది. గత ఆరేళ్లుగా ఇదే తంతు కొనసాగిస్తోంది. ఈ నెమలి పట్ల భక్తులు, స్థానికులు చాలా ప్రత్యేకంగా చూస్తున్నారు. సాక్షాత్తూ అమ్మవారే నెమలి రూపంలో దర్శనమిస్తున్నట్లు భావిస్తున్నారు.నెమలి ఉదయం ఆలయానికి చేరి.. రోజంతా ఆలయ ఆవరణలో గడుపుతుంది. సాయంత్రం సమయానికి అడవిలోకెళ్లిపోతుంది. గత ఆరేళ్లుగా ఈ విధంగానే నెమలి ఆచారం కొనసాగుతుండటంతో.. ఆలయ పూజారి చినబాబు దీనికి 'మల్లు' అని పేరు పెట్టారు. పూజారి చినబాబు మాట్లాడుతూ "ప్రతిరోజూ అమ్మవారికి నైవేద్యం సమర్పించే సమయానికి నెమలి వచ్చి.. సాయంత్రం వెళ్తుంది. ఇది ఎంతో ప్రత్యేకమైన అనుభూతిని ఇస్తోంది. ఇలా రోజూ వస్తూ ఉండటంతో ఈ నెమలితో పూజారి కుటుంబానికి కూడా అనుబంధం ఏర్పడింది. మా ఇంటి మనిషిలా మల్లు రోజంతా మా ఇంటి ముందు గడుపుతుందని వారు చెబుతున్నారు.భక్తులు నెమలిని అమ్మవారి ప్రతిరూపంగా భావించి.. భక్తి భావం ప్రదర్శించడంతో పాటు సెల్ఫీలు తీసుకుంటున్నారు. ప్రస్తుతం ఈ నెమలి ఆ ఆలయానికి ప్రత్యేక ఆకర్షణగా మారింది. ఈ మల్లు నెమలి విశేషాలు ఆలయాన్ని సందర్శించే భక్తులకే కాక.. ఆ మార్గంలో ప్రయాణించే వారికీ ఒక గుర్తుగా నిలుస్తున్నాయి.

పులి వచ్చిందని వణికిపోయిన గ్రామం

అమరావతి : అమ్మో పులి – అంటూ ఆ ప్రాంతమంతా వణికిపోయింది. ప్రజలంతా ఇళ్లకే పరిమితమయ్యారు. అటవీ శాఖ సమాచారమిచ్చారు. వారు వచ్చేలోగా ఆ పులి తమ జీవాలపై దాడి చేస్తుందేమో అని భావించి ు గ్రామంలోని కొందరు ధైర్యవంతులు దాన్ని బంధించేందుకు పూనుకున్నారు. ఎట్టకేలకు చాకచక్యంగా దాన్ని బంధించారు. అయితే ఆ తరువాత అసలు విషయం తెలియడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.శ్రీకాకుళం జిల్లా టెక్కలి మండలం జయకృష్ణాపురం గ్రామంలో పులి తిరుగుతోందని జోరుగా పుకార్లు షికార్లు చేశాయి. ఈ వార్తతో గ్రామస్థులంతా భయంతో గడగడలాడిపోయారు. ఏ క్షణం ఏం జరుగుతుందోనన్న ఆందోళనతో ఉన్న గ్రామస్తులు, వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు.గ్రామ సమీపంలో ఒంటిపై చారలు, పులి లాంటి పోలికలతో కనిపించిన ఓ జంతువు అందరినీ హడలెత్తించింది. దాన్ని చూసిన గ్రామస్థులు భయంతో పరుగులు పెట్టారు. అటవీశాఖ అధికారులు వచ్చి పరిశీలించిన అనంతరం అది పులి కాదని ఫిషింగ్ క్యాట్ అని తేల్చారు.ఫిషింగ్ క్యాట్.. పులి లాంటి చారలతో ఉన్న పెద్ద పిల్లి జాతికి చెందిన జంతువు. ఇది సాధారణంగా మన ఇళ్లలో కనిపించే పిల్లి కంటే పెద్దదిగా.. కాస్త భయంకరంగా కనిపిస్తుంది. కొన్ని ప్రాంతాల్లో దీన్ని బావురు పిల్లి అని కూడా పిలుస్తారు. ఈ జాతి జంతువులు అధికంగా నీటిలో ఉండే పాములు, చేపలను ఆహారంగా తీసుకుంటాయి.ఫిషింగ్ క్యాట్స్ సంఖ్య తగ్గిపోవడం వల్ల అటవీశాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. వీటిని పరిరక్షించేందుకు ప్రణాళికలు రూపొందిస్తోంది. కొన్ని నెలల క్రితం ఇదే నియోజకవర్గంలో పులి అడుగుజాడలు కనిపించడం వల్ల గ్రామస్థులు ఇప్పటికీ అప్రమత్తంగా ఉన్నారు. ఈ సారి ఫిషింగ్ క్యాట్‌ను చూసి పులి అని అందుకే భయపడ్డారు.

జీఎంఆర్ ఆధ్వర్యంలో శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ సరికొత్త రికార్డు!

హైదరాబాద్: అత్యంత రద్దీగా ఉండే విమానాశ్రయాలలో శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ ఒకటి. ప్రతిరోజు వేలాది మంది ప్రయాణికులతో కిటకిటలాడుతూ ఉంటుంది. ఈ విమానాశ్రయం నుంచి లక్షలాదిమంది ఇతర రాష్ట్రాలకు, దేశాలకు రాకపోకలు సాగిస్తూ ఉంటారు. ఈ ఎయిర్‌పోర్ట్‌లో ప్రత్యేక నిఘా వ్యవస్థతో పాటు సెంట్రల్, స్టేట్ పోలీసులతో భారీ భద్రత ఉంటుంది. భద్రత విషయంలో హై సెక్యూరిటీ జోన్ ఉన్నటువంటి ఎయిర్ పోర్ట్‌గా గుర్తింపు కూడా ఉంది. అదే విధంగా ఈ ఎయిర్ పోర్ట్ నుంచి రాకపోకలు సాగించే ప్రయాణికులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తూ జీఎంఆర్ సంస్థ మరొక రికార్డును తమ ఖాతాలో వేసుకుంది.ఎయిర్ పోర్ట్ ప్రారంభం అయిన తర్వాత గత నెల అత్యధిక మంది ప్రయాణికులు రాకపోకలు సాగించారు. ఢిల్లీతో పోలిస్తే ప్రయాణికుల విషయంలో మన శంషాబాద్ విమానాశ్రయం ముందంజలో ఉంది. జీఎంఆర్ సంస్థ మొత్తం ఐదు విమానాశ్రయాలను నిర్వహిస్తోంది. తమ ఆధ్వర్యంలో నడుస్తున్నటువంటి ఐదు విమానాశ్రయాలకు సంబంధించి మే నెలలో ప్రయాణికుల రాకపోకలపై వృద్ధిపై ఒక నివేదిక విడుదల చేసింది. ఈ ఐదు విమానాశ్రయాల్లో కలిపి మొత్తం కోటి మందికి పైగా ప్రయాణికులు రాకపోకలు సాగించారని పేర్కొంది. అయితే ఒక్క శంషాబాద్ విమానాశ్రయం నుంచి రికార్డ్ స్థాయిలో 27 లక్షల 91 వేల 217 మంది దేశీయ అంతర్జాతీయ ప్రయాణికులు రాకపోకలు సాగించారు.మే నెలలో జీఎంఆర్ విమానాశ్రయాలలో సగటు ప్రయాణికుల వృద్ధి 0.8 శాతంగా నమోదైంది. కానీ, శంషాబాద్ విమానాశ్రయం అత్యధికంగా 15.3 శాతం వృద్ధిని సాధించింది. అదే సమయంలో ఢిల్లీ అంతర్జాతీయ విమానాశ్రయం 4.5 శాతం వృద్ధి నమోదు చేసింది. ప్రతిరోజు శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి రాకపోకలు సాగించే ప్రయాణికుల సంఖ్య దాదాపు లక్షకు చేరువవుతోంది. ఇప్పటివరకు ప్రతి రోజు 95 వేల నుంచి 97 వేల మంది ప్రయాణికులు రాకపోకలు కొనసాగిస్తున్నారు. శంషాబాద్ విమానాశ్రయం నుంచి దేశంలో 74 ప్రాంతాలకు విదేశాల్లోని 21 ప్రాంతాలకు ప్రతి రోజు 620 విమానాలు రాకపోకలు సాగిస్తున్నాయి.

ఇతర రాష్ట్రాల మద్యం వల్ల ప్రభుత్వానికి ఎంత నష్టమో తెల్సా.? లెక్కలు చూస్తే..

హైదరాబాద్: తెలంగాణలోకి వస్తున్న నాన్ డ్యూటీ పే లిక్కర్‌పై గత వారం రోజులుగా ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ శాఖ స్పెషల్ డ్రైవ్లు నిర్వహిస్తూ వందల సంఖ్యలో మద్యం బాటిలను సీజ్ చేసింది. ఈ నెల మూడు నుంచి తొమ్మిదవ తేదీ వరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన స్పెషల్ డ్రైవ్ లో 25 లక్షల విలువైన లిక్కర్, బీర్, దేశిదారు మద్యాన్ని ఎక్సైజ్ శాఖ సీజ్ చేసింది. ఈ దాడుల్లో ఎస్టిఎఫ్ టీంతో పాటు ఏసీ ఎన్ఫోర్స్మెంట్, డిటీఎఫ్ టీంలు ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది ప్రత్యక్షంగా పాల్గొని 64 కేసులు నమోదు చేశారు. అయితే వివిధ కేసుల్లో 33 మందిని అరెస్ట్ చేసి 19 వాహనాలను ఎక్సైజ్ అధికారులు సీజ్ చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన ఎక్సైజ్ దాడుల్లో 1188 మద్యం బాటిళ్లు, 22 లీటర్ల బీరు బాటిల్స్, 21 లీటర్ల దేశిదారు మద్యాన్ని ఎక్సైజ్ అధికారులు సీజ్ చేశారు. రాష్ట్రంలో మధ్యాన్ని సేవించకుండా ఇతర రాష్ట్రాల నుంచి తక్కువ ధరకు మద్యం తీసుకొచ్చి తెలంగాణలో అమ్ముతుండడంతో రాష్ట్ర ఖజనాకు భారీగా గండి పడుతుంది. దీంతో ఎక్సైజ్ శాఖ విస్తృతంగా తనిఖీలు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ ఎన్డిపిఎల్ లిక్కర్ సప్లై చేసే వారిపై ఉక్కు పాదం అవుతుంది. తెలంగాణ ప్రొబిషన్ అండ్ ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ షాన్వాజ్ కసిం ఆదేశాల మేరకు ఢిల్లీ గోవా లాంటి రాష్ట్రాల నుంచి వచ్చే ప్రత్యేక రైళ్లపై ఎక్సైజ్ ఎస్ టి ఎఫ్ టీం దృష్టితరించి తనిఖీ నిర్వహించి మద్యం బాటిలను పట్టుకున్నారు.ఇలా రైల్వేస్టేషన్లో పట్టుకున్న మద్యం బాటీలకు సంబంధించి సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ లో అనుమానం వచ్చిన వారి బ్యాగులను తనిఖీ చేయగా 40 మద్యం బాటిలను పట్టుకున్నారు. గోవా నుండి వాస్కోడిగామా రైలును ఎస్టిఎఫ్ టీం తో పాటు వికారాబాద్ చెందిన ఎక్సైజ్ డిటిఎఫ్ పోలీసులు తనిఖీ నిర్వహించగా భారీ ఎత్తున నాన్ డ్యూటీ పై లిక్కర్ని పట్టుకున్నారు. ఏసీ రంగారెడ్డి శంషాబాద్ డిటిఎఫ్ జరిపిన దాడుల్లో పెద్ద మొత్తంలో ఎన్డిపిఎల్ మద్యం పట్టుబడింది గోవా ప్రాంతాల నుంచి డిమాండ్ చేసుకుని మద్యంతో పాటు డిఫెన్స్ మద్యం బాటిల్ సైతం పెద్ద మొత్తంలో పట్టుకున్నారు. శంషాబాద్ సరూర్నగర్ మల్కాజ్గిరి వికారాబాద్ హైదరాబాద్ సికింద్రాబాద్ సంగారెడ్డి మెదక్ వరంగల్ అర్బన్ కరీంనగర్లో ఎక్సైజ్ దాడి నిర్వహించి విదేశీ, ఇతర రాష్ట్రాల లిక్కర్ ని పట్టుకున్నారు.ఇటు తెలంగాణ బార్డర్ ఆదిలాబాద్, నిర్మల్, కోమురం భీం ఆసిఫాబాద్, కామారెడ్డి ప్రాంతాల్లో దేశీదారు మద్యాన్ని మహారాష్ట్ర నుంచి తీసుకొచ్చి విక్రయాలు చేస్తుండగా పట్టుకున్నారు. తనిఖీలకు సంబంధించి ఇదే తీరును కొనసాగించాలని ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ షాన్వాజ్ కాసిం సిబ్బందిని ఆదేశించారు. ఎన్డిపిఎల్ లిక్కర్ పై వరుసగా అధికారులతో రివ్యూ నిర్వహించి ఎక్సైజ్ ఉన్నత అధికారులు కీలకమైన ఆదేశాలు ఇచ్చారు. వారం రోజుల్లో ఎస్టిఎఫ్ ఎన్ఫోర్స్మెంట్ డిటిఎఫ్ టీమ్లతో పాటు ఎక్సైజ్ యంత్రాంగం చేపట్టిన దాడులు ఫలితాలు ఇచ్చాయని సమావేశంలో డైరెక్టర్ షాన్వాజ్ కాసిం అన్నారు. ఇదే తీరును ఎక్సైజ్ శాఖలోని అన్ని టీములు నిరంతరం దాడులు నిర్వహిస్తే ఎన్డిపిల్ లిక్కర్ ని కంట్రోల్ చేసి రాష్ట్ర ఖజానాకు ఆదాయం పెంచే అవకాశం ఉంటుంది. నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ ని వినియోగదారులు ఎవరు వినియోగించవద్దని ఎక్సైజ్ శాఖ సైతం కోరుతుంది.

పాక్ చుట్టూ మోదీ చక్రబంధం?

న్యూఢిల్లీ : పాకిస్తాన్ పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మరోసారి నిప్పులు చెరిగారు. ఘాటు వ్యాఖ్యలు చేశారు. కెనడాలోని కననాస్కిస్ లో ఏర్పాటైన జీ7 ఔట్రీచ్ సమ్మిట్ లో పాక్ ను ఎండగట్టారు. సరిహద్దు ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోన్నందుకు పాకిస్తాన్ కు తరచూ రివార్డులు సైతం లభిస్తోన్నాయంటూ చురకలు అంటించారు.ఉగ్రవాదంపై ప్రపంచ దేశాలు సాగిస్తోన్న పోరాటంలో ఎటువంటి ద్వంద్వ ప్రమాణాలకు అవకాశం ఉండకూడదని, దీనికి భిన్న పరిస్థితులు నెలకొన్నాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఉగ్రవాదానికి బహిరంగంగా మద్దతు ఇచ్చే దేశాలకు తరచుగా రివార్డులు లభిస్తున్నాయని అన్నారు.వివిధ అంతర్జాతీయ ఆర్థక సంస్థల నుంచి పాకిస్తాన్ బిలియన్ల డాలర్ల కొద్దీ సహాయాన్ని పొందుతోందని పరోక్షంగా వ్యాఖ్యానించారు. ఆ నిధులను సరిహద్దు ఉగ్రవాదానికి మళ్లిస్తోందని ధ్వజమెత్తారు. నిధులన్నీ కూడా దుర్వినియోగం చేస్తోందని ఆరోపించారు. దీనిపై ఆయా ఆర్థిక సంస్థలు దృష్టి సారించాల్సిన అవసరం ఉందని సూచించారు.ఈ ఏడాది ఏప్రిల్ 22వ తేదీన జమ్మూ కాశ్మీర్ లోని పహల్గామ్ లో చోటు చేసుకున్న ఉగ్రదాడిని మోదీ ప్రస్తావించారు. మానవత్వంపై జరిగిన దాడిగా అభివర్ణించారు. మానవత్వానికి .. ఉగ్రవాదం ప్రధాన శత్రువు అని వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్య విలువలను సమర్థించే ఏ దేశం కూడా ఉగ్రవాదాన్ని ఎటువంటి పరిస్థితుల్లోనూ ప్రోత్సహించదని తేల్చి చెప్పారు.ప్రపంచవ్యాప్తంగా శాంతియుత వాతావరణం నెలకొనాల్సిన అవసరం ఉందని, ఆ బాధ్యత తమ అందరిపై ఉందని మోదీ గుర్తు చేశారు. ఈ దిశగా తమ ఆలోచనలు, విధానాలు విస్పష్టంగా ఉండాలని పేర్కొన్నారు. ఏ దేశమైనా ఉగ్రవాదానికి అనుకూలంగా వ్యవహరిస్తే దానికి తగిన మూల్యాన్ని చెల్లించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే దేశాలకు ఆర్థిక సహాయం చేయడం ఎంతమాత్రం సరికాదని మోదీ అన్నారు. ఒకవంక– పర్యావరణ పరిరక్షణ, వాతావరణ మార్పులు.. వంటి ప్రాధాన్యతా రంగాలకు నిధులను కేటాయిస్తూ మరోవంక ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే దేశాలకు ఆర్థిక చేయూతను అందించడంలో అర్థం లేదని వ్యాఖ్యానించారు.గ్లోబల్ సౌత్ దేశాలు.. అనిశ్చితి, ఘర్షణపూరక వాతావరణంతో సతమతమౌతున్నాయని మోదీ గుర్తు చేశారు. ఆహారం, ఇంధనం, ఎరువులు, ఆర్థికరంగానికి సంబంధించిన సంక్షోభాల వల్ల ముందుగా దెబ్బతినేవి ఆయా దేశాలేనని చెప్పారు. గ్లోబల్ సౌత్ దేశాల ప్రాధాన్యతలను అంతర్జాతీయ వేదికలపై ప్రస్తావించడాన్ని బాధ్యతగా భావిస్తోన్నామని అన్నారు.ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ అంశాన్నీ ప్రధాని మోదీ ప్రస్తావించారు. డీప్ ఫేక్ టెక్నాలజీ పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. ఏఐ ఆధారిత కంటెంట్ పై వాటర్–మార్కింగ్ లేదా స్పష్టమైన ప్రకటనను పొందుపర్చాల్సిన అవసరం ఉందని చెప్పారు. సాంకేతికతను దుర్వినియోగడం చేయడం వల్ల అనర్థాలు సంభవిస్తాయని, దీనికి డీప్ ఫేక్ ఓ నిదర్శనమని అన్నారు.

Hydro-Politics in Boil: India Wields Water as Weapon After Pahalgam Massacre

When Ismail Serageldin, then Vice President of the World Bank, warned in 1995 that "the wars of the next century will be fought over water," few took him seriously. Today, that foresight reverberates across the fault lines of Asia's geopolitical map.As glaciers shrink, river flows diminish, and populations swell, water is no longer a shared life source — it has become a potent geopolitical lever.Former UN Secretary — General Boutros Boutros — Ghali too had warned that water, especially in arid, densely populated regions, could spark future conflicts.This warning is materialising in South Asia, where India, Pakistan, and China — three nuclear powers — are tangled in an uneasy hydrological balance. What was once theoretical is now dangerously real.China's infrastructural build-up along the Brahmaputra, India's tougher stance on the Indus Waters Treaty (IWT) — especially after the Pahalgam carnage — and Pakistan's worsening drought fears are all interwoven in a complex new theatre of hydro-politics. As diplomacy erodes and climate extremes escalate, Asia's river systems may well become tomorrow's battlegrounds.

The Pahalgam Massacre

The gruesome terror attack in Baisaran meadows near Pahalgam on April 22, 2025 — where 26 Indian tourists and one Nepali national were gunned down by Islamist extremists — has deeply unsettled India and shaken the very foundations of South Asia's oldest water-sharing pact: the Indus Waters Treaty of 1960.India's subsequent decision to suspend its operational commitments under the IWT marks a sharp departure from its long-held water diplomacy ethos — where rivers once symbolised cooperation, they now represent coercion.Though framed as a temporary measure, India's move is already yielding disruptive consequences across Pakistan's farming belt, dependent as it is on the Indus system.By halting hydrological data sharing and beginning regulatory moves to prioritise its water rights, India has pushed Pakistan toward an impending agricultural disaster and a humanitarian dilemma.

Pakistan's Fields Are Run Dry

India's withdrawal from routine data sharing and its upstream recalibrations have left Pakistan's breadbasket provinces — Punjab and Sindh — grappling with acute water stress just as their Kharif sowing period begins.

Agrarian Distress

According to Pakistan's Ministry of National Food Security, the Kharif cycle (April-July) contributes roughly 65 per cent of total crop yield annually, and over 85 per cent of it is irrigation — dependent via Indus canals. In Punjab, which supplies over 70 per cent of Pakistan's wheat and half of its sugarcane, planting of water-intensive crops like rice and cotton is already lagging by nearly a month. In Sindh, where cotton, sugarcane, and paddy dominate, the Indus River System Authority (IRSA) estimates a 30 per cent drop in canal water flow. Remote sensing and NDVI (Normalised Difference Vegetation Index) analysis from early May show a 14 per cent drop in vegetation density versus last year's average.Farmers from regions such as Okara, Multan, Bahawalpur, Jacobabad, and Larkana are holding street protests, citing failing crops, shrivelling seedlings, and vanishing groundwater tables as tube wells run dry without river seepage.

India's TacticsNew Delhi hasn't completely choked the river flows — an act that would violate the IWT and risk global condemnation. Instead, it is exercising its treaty — sanctioned rights with strategic precision.

Long-term Blueprint

The Ministry of Jal Shakti and the Central Water Commission are pursuing a multi-pronged plan: construction of seven mini hydropower projects (adding up to 1,800 MW) on the Chenab and Jhelum; expansion of irrigation in Jammu & Kashmir and Punjab; real-time satellite surveillance to ensure no surplus flow enters Pakistan during low-flow months. A senior official confided, "Water is now a pillar of our national security calculus."Steps already taken | India has stopped sharing real-time river data and flood alerts — a move that has left Pakistan's National Disaster Management Authority (NDMA) operating in the dark during monsoon months.Historically, India's telemetry inputs were responsible for nearly 90 per cent of Pakistan's flood warnings.

Reservoir action

The pace of filling reservoirs like Tulbul (Jhelum), Baglihar, and Ratle (Chenab) has been accelerated, causing delays of 15-20 days in downstream flow.Diverting flow | Projects like Shahpur-Kandi on the Ravi and the Ujh multipurpose project have seen renewed momentum. These aim to store water previously flowing into Pakistan, allowing India to finally utilise its entitled 3.6 million acre-feet (MAF) that often went untapped.

A New Water Doctrine Emerges

India's recalibration signals a break from its earlier posture of moral restraint. The new policy is predicated on conditional reciprocity: that continued cross-border terrorism will be met with escalating economic and ecological costs.This is not without precedent. After the 2016 Uri attack, India considered revisiting the treaty. Following the 2019 Pulwama bombing, it initiated a water diversion on the Ravi. But the post-Pahalgam suspension of the IWT represents the most decisive stance yet — clearly articulating that terrorism and treaty sanctity cannot run on parallel tracks.

Collaboration to Confrontation

The Indus Waters Treaty, brokered in 1960 with World Bank mediation, allocated 80 per cent of the total river waters (Indus, Chenab, Jhelum) to Pakistan and the remaining 20 per cent (Ravi, Beas, Sutlej) to India.India retained restricted, non-consumptive rights over the Western Rivers, mainly for hydropower, irrigation, and navigation. Traditionally, New Delhi chose under-utilisation to avoid regional escalation.But patience has worn thin. Years of terror attacks traced to Pakistan-based outfits have forced a rethink.The freeze in water cooperation — especially real-time data sharing and advance flood warnings — is not just administrative friction; it marks a structural shift. India's approach has turned kinetic: the battle is no longer verbal, but hydraulic.

Water Wars on the Horizon?

Through a calculated manipulation of the Indus flow, India has touched Pakistan's most vulnerable nerve — its water-reliant agrarian economy, already fragile under political and economic stress. This pressure tactic highlights not only Pakistan's food and water insecurity but also the unsustainable costs of sponsoring cross-border terrorism.If Islamabad does not reassess its approach to

A Quiet Revolution in Indian Politics

The Modi Government's announcement of the 2027 Census date has set the stage for a transformative political shift: The implementation of the long-awaited 33 per cent reservation for women in 2029 electionsThe Modi Government's recent announcement of the Census date as March 2027, before the implementation of a 33 per cent quota for women in Parliament and State legislatures in 2029 polls, has been welcomed by women. This is not just a step but a monumental leap for women's empowerment and gender justice — a cause that women have long championed.The introduction of a women's quota in legislatures, preceded by a Census and delimitation, is a significant milestone that must come sooner than later. This process is closely tied to the concepts of delimitation and the Census. Delimitation will follow the Census, followed by the implementation of the one-third quota for women.Why is this topic coming up now, considering that the 2029 elections are still some time away? It seems that the Bharatiya Janata Party (BJP) aims to keep this issue in the spotlight to attract women voters in the interim.All political parties are making efforts to court women voters in the upcoming elections, whether for the Lok Sabha or state assemblies. State assembly elections, such as those in Bihar, are scheduled for later this year, with more set to occur next year. The Congress party and other Opposition parties have been criticising the Modi government for the delay in conducting the national Census.Two

key issues need to be addressed before the Government can implement the women's quota: Census and delimitation. Both are sensitive issues. Once the data from the Census is available, Parliament will need to pass a Delimitation Act to establish a commission for overseeing the redrawing of constituency boundaries. Women's empowerment is a long-standing effort to provide one-third reservation for women. This goal has been on the agenda of previous Governments. However, the Modi Government successfully passed the law in 2023, with implementation scheduled for 2029. Historically, despite facing Opposition from parties such as the Samajwadi Party and the Rashtriya Janata Dal (RJD), the bill was passed in both houses of Parliament in 2023.Many male representatives expressed concerns about possibly losing their seats due to the redistribution, which favoured women. Nevertheless, the Government pushed the bill through, and members adhered to the party whip. The nationwide Census, scheduled for March 2027, will include caste enumeration for the first time, and the results will significantly influence the delimitation process. Delimitation is not just a technicality but a crucial process as it redraws the boundaries of parliamentary and assembly constituencies, particularly when the population has increased more than five times since Independence. The anticipation and uncertainty surrounding this process are palpable.Most politicians are closely monitoring how these constituencies will be redrawn. Delimitation can create more constituencies based on the latest Census data. Media reports say that it could increase the number of Lok Sabha seats from 543 to 888 and the number of Rajya Sabha seats from 250 to 384, according to a Government response to the Supreme Court. This increase could lead to a more representative and diverse Parliament. Envisaging this, the new Parliament building has adequate seating capacity to accommodate the increased number of members. While central states such as Bihar, Madhya Pradesh, and Rajasthan could gain approximately 31 seats, southern states like Tamil Nadu, Andhra Pradesh, and Kerala might lose around 26 seats.Currently, the Lok Sabha's representation is based on population figures from the 1971 Census. The delimitation of seats was frozen in 1976 and again in 2001 to promote family planning, and this freeze will remain in effect until after the first Census post-2026.Southern states are concerned that reliance solely on population figures may not accurately reflect their representation, as they have successfully controlled population growth. They worry about getting fewer seats compared to northern states. Tamil Nadu Chief Minister MK Stalin stated on X, "The Indian Constitution mandates delimitation after the first Census post-2026. The BJP's delay of the Census to 2027 reveals their intention to reduce Tamil Nadu's parliamentary representation. We need clear answers from the Union Government." Home Minister Amit Shah has assured that southern states will not lose any seats on a pro-rata basis. These changes could not only alter the numbers but also shake the existing power base. Political dynasties, particularly in some northern states, which are deeply rooted, could lose their traditional seats of power. Political parties may need to reassess their strategies.The women's quota may quietly usher in one of the most significant political realignments in decades — challenging not only regional balance but also entrenched power hierarchies. Ultimately, the women's quota could become a game changer if it parallels the earlier initiative that empowered women's sarpanches through a bill in 1992. That effort was so successful that today, there are 1.45 million women sarpanches. The success of the present initiative largely depends on women's commitment to entering politics.

Maharashtra Eases Language Policy After Backlash, Hindi No Longer Mandatory In Primary Schools

Amid mounting criticism over its decision to make Hindi a compulsory subject in schools, the Maharashtra government has amended its language policy, now allowing students to choose an alternative Indian language as their third language.The School Education Department has issued a revised government resolution concerning the third language for pupils in Classes 1 to 5 in Marathi and English-medium schools.The updated directive states: "As per the State Curriculum Framework - School Education 2024, Hindi will generally serve as the third language from Class 1 to 5 in Marathi and English medium schools. However, if students wish to study another Indian language in place of Hindi, they will be allowed to do so."The resolution adds: "If at least 20 students in a particular class at a school opt for a language other than Hindi, a teacher will be appointed for that language. If the number is less than 20, the language will be taught through online mode."This directive, issued by the state's School Education and Sports Department, is in line with the newly adopted State Curriculum Framework (SCF) 2023, which seeks to implement a standardised multilingual education model across Mahara shtra.Under the revised policy, Marathi will remain a compulsory subject in all schools, regardless of the medium of instruction.In non-Marathi and non-English medium schools, the three languages to be taught from Classes 1 to 5 will include the school's medium of instruction, Marathi, and English.The language structure for Classes 6 to 10 will continue as outlined in the State Curriculum Framework.Back in April this year, the state government had put on hold its initial plan to make Hindi mandatory as a third language for Classes 1 to 5 in Marathi and English-medium schools.School Education Minister Dada Bhuse had announced that an amended government resolution (GR) would be issued on the subject.The original decision to impose Hindi as a third language

had drawn sharp criticism, including political opposition from parties such as the Maharashtra Navnirman Sena (MNS).Resistance to the move also followed shortly after the state's language consultation committee urged Chief Minister Devendra Fadnavis to reconsider and rescind the directive.

G7 Summit in Canada: Diplomacy Tested, Alliances Strained

Prime Minister Mark Carney's invitation to Indian Prime Minister Narendra Modi — despite ongoing tensions over Khalistani extremism and human rights concerns — signals a bid to recalibrate relations

From Ground Zero Alberta (Canada)

The leaders of the G7, comprising the world's wealthiest democracies, convened in Kananaskis, Alberta, Canada, from June 15 to 17. The meeting served as a significant demonstration of the G7's resolve to maintain unity during challenging circumstances.The most recent G7 meeting took place in Canada in 2018, during which President Donald Trump, in the early stages of his presidency, departed from the summit in a state of anger.He declined to endorse the concluding joint statement, issued threats regarding tariffs against his fellow leaders, and characterised the Prime Minister of Canada, Justin Trudeau, as "very dishonest and weak."However, on this occasion, Trump departs from the G7 summit prematurely to address the Israel-Iran conflict. It is now widely recognised that Trump's second presidency is significantly more controversial than the first. The fractures within what can scarcely be referred to as the "Western family" have now been thoroughly exposed. In the interim, European initiatives have predominantly concentrated on preventing a severe rupture with the United States rather than attempting to mask the unease stemming from division. Given this new reality, a successful summit is characterised by the absence of melodrama or significant confrontation. Mitigating the damage has emerged as a goal in its own right.While Mark Carney has found himself in the unusual position of hosting a US president who has repeatedly claimed that his country, Canada, should be the 51st US state, he has had to explain to him that his country is not for sale. For this year's summit amid a perilous escalation in the Middle East and Mr. Trump's reshaping of global alliances.Also, as soon as Indian PM Narinder Modi lands at Calgary airport, some Sikhs and MPs oppose his G7 attendance, citing India's human rights record. Despite this, the new information-sharing pact is a major step toward normalising relations and addressing internal security challenges in both nations.While the advocacy group Sikhs for Justice held a day of protests Monday, Modi landed at the Calgary airport in the evening and then made his way to the summit in the nearby wilderness retreat of Kananaskis. Then on Tuesday, condemning Indian Prime Minister Narendra Modi as he visits the G7 leaders' summit.The protest in downtown Calgary included posters of the leader handcuffed in a prison jumpsuit and another depicting him behind bars. The relationship between the two nations has worsened since Canada accused Indian Government agents of assassinating Hardeep Singh Nijjar, a 45-year-old naturalised Canadian citizen and prominent advocate for a separate Sikh homeland in India. New Delhi calls the claims "absurd" and "preposterous." Punjab is uneasy about India-Canada tensions over the Sikh slaughter. The controversy damaged India-Canada ties, prompting diplomatic expulsions in 2023 and 2024.Canadian Prime Minister Mark Carney is open-minded and forward-thinking. He warmly invited Modi to attend the summit, despite India's economic, commercial, market, and strategic importance. In this digital technology era, the G7+5, an informal alliance of major developing economies, has invited India, Mexico, Brazil, and South Africa as guests in previous years. India, Brazil, South Africa, Russia, and China founded the BRICS alliance of developing countries, which some see as a mirror of the G7's geopolitical and economic competition.The G7 and invited parties reached a wide consensus on these invitations. The data shows India's 50-year exit from the G7, while the invitations emphasise the guests' economic might outside. With less than 1 per cent of the world's GDP, Russia first visited the G7 in 1992. Meanwhile, the five original BRICS nations had less than 9 per cent of world GDP. The G7 accounted for 63 per cent of global GDP. The G7 currently accounts for 44 per cent of global GDP, whereas the original BRICS have quadrupled to 25 per cent. Since becoming the 47th President of the United States for the second time on January 21, 2025, Trump's aggressive, capitalist, and expansionist policies have caused turmoil in the US and across the

globe. Trump's terror tariffs and immigration crackdowns have sparked violent demonstrations in several US states for the second time. On April 5, 2025, 1400 sites in 50 US states conducted the first anti-regime protests.Now violent demonstrations against immigration deportation continue. Canada joined in 1976.The G-8 group included Russia, but it ejected it in 2014 for annexing Crimea. These gatherings often include other major nations. France hosted this organisation's 2019 conference and welcomed India for the first time. Invitations have continued since. The world's fourth biggest economy is India. India has a greater economy than France, Italy, Canada, and Japan. Canada needs new trustworthy partners to address global peace, law, and order issues. After Justin Trudeau's Liberal Party beat Stephen Harper's Conservatives in 2015, Canada was in high demand worldwide. Now things have changed. At the summit today (Tuesday), Prime Minister Modi will address energy security, technology, and innovation, particularly the AI-Energy Alliance and quantum challenges, with G7 leaders, invited outreach nations, and international organisation leaders.Canada spent $300 million and $600 million hosting the G-7 meetings in Huntsville, Ontario, in 2010 and Charlevoix, Quebec, in 2018. This meeting should deliver important outcomes.The Indian Prime Minister may have a chance to address national interests, diplomatic, trade, economic, and military problems with G-7 and other leaders, as well as Pakistan's role in worldwide terrorism.While Indian political observers say Modi's visit may allow Canada and India to rebalance ties. As Canada's prime minister since March, Carney has raised hopes of a thaw. According to former Indian envoy to the US Meera Shankar, Modi's trip will "hopefully mark the beginning of a reset in India's relations with Canada, which have plummeted over the Canadian allegations regarding the Nijjar case and India's belief that Canada indulges Sikh extremism directed against India."She said both sides gain "if the relationship is stabilised, particularly in a volatile world. With bilateral trade hitting $9 billion in 2023 and Canadian pension funds investing $55 billion in India, India and Canada have strong commercial and interpersonal ties. About 5 per cent of Canada's population is Indian, with roughly 2 million living there. The US and North America are the top choices for Indian students pursuing higher education.

Outstanding issues and relationship implications

New Delhi and Ottawa are trying to repair their ties, but Nijjar's murder remains unsolved. The group supports "Khalistan," a fringe separatist movement seeking an independent Sikh state from India. New Delhi wants stricter steps against India's banned Khalistan movement.On the other hand, Senator Baltej Singh Dhillon, a former member of the Mounted Police, wrote in a public essay on Sunday that "inviting Prime Minister Modi currently represents a troubling departure from our principles." He also stated that "prioritising short-term strategic calculations over long-term democratic values" "sends the message that trade and geopolitical interests matter more than sovereignty, justice, and public trust" and that "there are no real consequences for foreign interference in our democracy." In the end, the meeting will test Canada's global leadership and Carney's diplomacy. Canada has a unique opportunity to establish a host. If this summit goes well, Canada might become a more vital Western partner amid high tensions and risks. Canada may lose credibility for years if it doesn't.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNLISAM



14 ఏళ్ల ఆటగాడిలో యువరాజ్, లారాను చూశాను: స్టార్ క్రికెటర్

ఇంగ్లాండ్ వికెట్ కీపర్, బ్యాటర్ జోస్ బట్లర్.. రాజస్థాన్ రాయల్స్‌కు చెందిన 14 ఏళ్ల యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ బ్యాటింగ్ శైలిపై ప్రశంసల వర్షం కురిపించారు. వైభవ్ బ్యాటింగ్‌ను భారత దిగ్గజ క్రికెటర్ యువరాజ్ సింగ్, వెస్టిండీస్ లెజెండ్ బ్రియాన్ లారాలతో పోల్చారు. వైభవ్ బ్యాట్ స్వింగ్ వారిద్దరిలాగే అద్భుతంగా, క్లాసిక్‌గా ఉంటుందని జోస్ బట్లర్ అన్నారు. రాజస్థాన్ రాయల్స్ తరఫున ఆడుతున్న వైభవ్ సూర్యవంశీ.. 14 ఏళ్ల వయసులో ఐపీఎల్ లోకి అడుగుపెట్టి అందరినీ ఆశ్చర్యపరిచాడు. ఏప్రిల్ 19, 2025న లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో వైభవ్ రాజస్థాన్ తరఫున అరంగేట్రం చేశాడు. అప్పుడు వైభవ్ సూర్యవంశీ వయస్సు కేవలం 14 సంవత్సరాల 23 రోజులు మాత్రమే. ఐపీఎల్ చరిత్రలో అరంగేట్రం చేసిన అతి పిన్న వయస్కుడైన ఆటగాడిగా నిలిచాడు.జోస్ బట్లర్ ఇటీవల స్టువర్ట్ బ్రాడ్‌తో కలిసి చేసిన ఓ పాడ్‌కాస్ట్‌లో వైభవ్ సూర్యవంశీ బ్యాటింగ్‌ను ఎంతగానో మెచ్చుకున్నారు. క్రీజులోకి రాగానే తొలి బంతికే లాంగ్-ఆఫ్ మీదుగా అద్భుతమైన సిక్సర్ కొట్టాడని జోస్ బట్లర్ చెప్పారు. తన అరంగేట్ర ఇన్నింగ్స్‌లో 20 బంతుల్లో 34 పరుగులు చేసి క్రికెట్ ప్రపంచంలో సంచలనం సృష్టించాడని అన్నారు. ఈ సందర్భాన్ని గుర్తుచేసుకున్న స్టువర్ట్ బ్రాడ్.. రాజస్థాన్ రాయల్స్ 14 ఏళ్ల ఆటగాడిని కొనుగోలు చేసిందని తెలిసినప్పుడు తాను ఆశ్చర్యపోయానని బట్లర్‌తో అన్నాడు. "ఇది ప్రొఫెషనల్ క్రికెట్, కానీ వైభవ్ సూర్యవంశీ కేవలం 14 ఏళ్ల కుర్రాడు. వైభవ్ సెంచరీ కొట్టినప్పుడు మీరు వికెట్ కీపింగ్ చేస్తున్నారని నాకు గుర్తుంది, ఆ సెంచరీ గురించి ప్రపంచమంతా చర్చించుకుంది, ఆ సెంచరీ గురించి నాకు చెప్పండి" అని స్టువర్ట్ బ్రాడ్ కోరాడు.ఏప్రిల్ 28, 2025న గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో వైభవ్ సూర్యవంశీ ఐపీఎల్ చరిత్రలోనే అత్యంత వేగవంతమైన శతకాల్లో ఒకటి సాధించాడు. వైభవ్ కేవలం 35 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేసి, మొత్తంగా 38 బంతుల్లో 101 పరుగులు చేశాడు. వైభవ్ సూర్యవంశీ ఇన్నింగ్స్‌లో భారీ సిక్సర్లు ఉన్నాయి. వైభవ్ సూర్యవంశీ మహమ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, రషీద్ ఖాన్ వంటి అంతర్జాతీయ బౌలర్ల బౌలింగ్ లో కూడా బౌండరీలు బాదాడు.జోస్ బట్లర్ మాట్లాడుతూ.. "ఈ కుర్రాడు నాకంటే 20 ఏళ్లు చిన్నవాడు, కానీ మమ్మల్ని మైదానం నలుమూలలా కొడుతున్నాడు. అతను కేవలం సిక్సర్లు కొడుతున్నాడు, అదీ భారీ సిక్సర్లు. వైభవ్ సాధారణ బౌలర్లపైనే కాదు, ప్రపంచంలోని అత్యుత్తమ టీ20 బౌలర్ రషీద్ ఖాన్ బౌలింగ్‌లో కూడా అద్భుతమైన షాట్లు ఆడాడు. ఇంతటి ప్రమాదకరమైన బౌలర్ల బౌలింగ్‌లో వైభవ్ తన ఇష్టం వచ్చినట్లు సిక్సర్లు కొట్టడం, లేదా సులభంగా పరుగులు రాబట్టడం చూసి నేను ఆశ్చర్యపోయాను" అని అన్నారు. వైభవ్ బ్యాట్ స్వింగ్ పూర్తిగా యువరాజ్ సింగ్, బ్రియాన్ లారా లాగా ఉంద న్నారు. వైభవ్ టెక్నిక్, ఆత్మవిశాసం చూసి ఆశ్చర్యపోయానని జోస్ బట్లర్ అన్నా రు.ఇదిలా ఉండగా.. చెన్నై సూపర్ కింగ్స్ జట్టుతో జరిగిన మరో మ్యాచ్‌లో వైభవ్ సూర్యవంశీ, రవీంద్ర జడేజా, రవిచంద్రన్ అశ్విన్ వంటి బౌలర్ల బౌలింగ్‌లో కూడా సులభంగా పరుగులు రాబట్టాడు. ఈ క్రమంలో వైభవ్ సూర్యవంశీ అత్యంత ఆకట్టుకునే ఆటగాడు అని జోస్ బట్లర్ పేర్కొన్నాడు.

అందుకే నాకు టెస్ట్ కెప్టెన్సీ ఇవ్వలేదు: జస్‌ప్రీత్ బుమ్రా

వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగానే తనకు టెస్ట్ కెప్టెన్సీ బాధ్యతలు దక్కలేదని టీమిండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా తెలిపాడు. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ ఒకేసారి టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలకడంతో అప్పటి వరకు వైస్ కెప్టెన్‌గా ఉన్న బుమ్రాకే సారథ్య బాధ్యతలు దక్కుతాయని అందరూ భావించారు. కానీ భారత సెలెక్టర్లు.. శుభ్‌మన్ గిల్‌ను నయా సారథిగా ఎంపిక చేశారు. లీడర్‌షిప్ గ్రూప్ నుంచి బుమ్రాను తప్పించి.. వైస్ కెప్టెన్సీ బాధ్యతలను రిషభ్ పంత్‌కు అప్పగించారు. ఇంగ్లండ్ పర్యటనలో ఐదు టెస్ట్‌లు ఆడే పరిస్థితి లేకపోవడంతో బుమ్రాను పక్కకుపెట్టారు. తాజాగా ఈ వ్యవహారంపై మాట్లాడిన జస్‌ప్రీత్ బుమ్రా.. లీడర్‌షిప్ గ్రూప్ నుంచి తప్పుకుంటానని తానే స్వయంగా బీసీసీఐకి సమాచారామిచ్చానని తెలిపాడు.రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ రిటైర్మెంట్‌కు ముందే.. ఐపీఎల్ జరుగుతున్న సమయంలోనే నేను బీసీసీఐతో మాట్లాడాను. ఇంగ్లండ్‌తో ఐదు టెస్ట్‌ల సిరీస్‌లో నాపై ఉండే వర్క్‌లోడ్ గురించి చర్చించాను. ఆ వెంటనే నా వెన్ను నొప్పికి చికిత్స అందిస్తున్న వైద్యులు, ఫిజియోలతో మాట్లాడాను. ఈ వ్యవహారంలో మేం కాస్త తెలివిగా ఉండాలనే నిర్ణయానికి వచ్చాం. అయితే టీమిండియా లీడర్‌షిప్ గ్రూప్ నుంచే నేనే తప్పుకున్నాను.కెప్టెన్‌గా నన్ను బీసీసీఐ పరిగణించింది. కానీ జట్టు శ్రేయస్సు కోసం నేను బీసీసీఐకి ఫోన్ చేసి లీడర్‌షిప్ గ్రూప్ నుంచి తప్పుకుంటానని చెప్పాను. ఎందుకంటే ఇంగ్లండ్ పర్యటనలో నేను ఐదు టెస్ట్‌లకు ఐదు ఆడే పరిస్థితి లేదు. మూడు మ్యాచ్‌లకు ఒక కెప్టెన్.. మరో రెండు మ్యాచ్‌లకు మరో కెప్టెన్ ఉండటం సరికాదనిపించింది. జట్టుకు కూడా నష్టం జరుగుతుంది. ఈ క్రమంలోనే నా వ్యక్తిగత ప్రయోజనాల కంటే జట్టుకు తొలి ప్రాధాన్యత ఇచ్చాను.'అని తాజాగా స్కై స్పోర్ట్స్‌తో మాట్లాడుతూ బుమ్రా తెలిపాడు.

అనుపమ 5 ఏళ్ల బ్రేక్‌కి కారణం ఇదేనట!

మలయాళ మూవీ 'ప్రేమమ్'తో సినిమా ఇండస్ట్రీకి పరిచయం అయిన ముద్దుగుమ్మ అనుపమ పరమేశ్వరన్. తెలుగులో ఈ అమ్మడు అదే ప్రేమమ్ సినిమాతో మంచి గుర్తింపు దక్కించుకుంది. అంతే కాకుండా త్రివిక్రమ్ దర్శకత్వంలో వచ్చిన 'అఆ' సినిమాలో కీలక పాత్రలో నటించి నటిగా, అందంతో మెప్పించింది. దాంతో అనుపమ తెలుగులో వరుస ఆఫర్లు దక్కించుకుంది. టాలీవుడ్‌లో వరుస సినిమాలు చేసిన అనుపమ పరమేశ్వరన్ మలయాళంలో మాత్రం సినిమాలు చేయలేదు.

కరోనా సమయంలో ఈమె నటించిన మలయాళ సినిమా వచ్చింది. ఆ తర్వాత ఈమె మలయాళ సినిమాలో నటించలేదు. ఎట్టకేలకు ఈమె జానకీ వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.లేడీ ఓరియంటెడ్ చిత్రంగా రూపొందిన జానకీ వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ సినిమాను వచ్చే వారంలో ప్రేక్షకుల ముందుకు తీసుకు రాబోతున్నారు. అనుపమ పరమేశ్వరన్ నటించిన మలయాళ సినిమా చాలా కాలం తర్వాత విడుదల కాబోతున్న నేపథ్యంలో కేరళలో అందరి దృష్టి ఆకర్షించింది. ఈ సినిమా మలయాళ ఇండస్ట్రీ చర్చకు తెర తీసింది. సుదీర్ఘ కాలం తర్వాత అనుపమ పరమేశ్వరన్ మలయాళ సినిమా చేసింది. అయితే ఈమె ఎందుకు ఇన్నాళ్లు గ్యాప్ ఇచ్చింది. ఈ గ్యాప్‌లో కేవలం తెలుగు, తమిళ సినిమాలు మాత్రమే ఎందుకు చేయాల్సి వచ్చింది అంటూ కొందరు ప్రశ్నిస్తున్నారు. తాజాగా ఒక ఇంటర్వ్యూలో అనుపమ పరమేశ్వరన్ ఆ ప్రశ్నలకు సమాధానం ఇచ్చింది.హీరోయిన్‌గా తాను మలయాళ సినిమా ఇండస్ట్రీలో ఎంట్రీ ఇచ్చిన సమయంలో చాలా మంది విమర్శించారు. ముఖ్యంగా కొందరు తనను నటన రాదు, నటించి పరువు తీసుకోవడం అవసరమా అంటూ విమర్శలు చేశారు. అందుకే మంచి కథ కోసం ఎదురు చూశాను, నన్ను నేను నిరూపించుకోవడం కోసం మంచి కథతో మలయాళ ప్రేక్షకుల ముందుకు రావాలి అనుకున్నాను. అందుకే ఇన్నాళ్లు బ్రేక్ వచ్చిందని చెప్పుకొచ్చింది. దర్శకుడు ప్రవీణ్ నారాయణ్ చెప్పిన కథ నచ్చడంతో ఈ సినిమాతో రీ ఎంట్రీకి సిద్ధం అయ్యాను. నన్ను నటన రాదు అంటూ విమర్శించిన వారు కచ్చితంగా ఈ సినిమా చూసిన తర్వాత వారి అభిప్రాయం మార్చుకుంటారని అనుపమ చెప్పుకొచ్చింది.సురేష్ గొప్ప ముఖ్య పాత్రలో నటించిన ఈ సినిమాలో దివ్య పిల్లై మరో ముఖ్య పాత్రలో నటించింది. ఈ సినిమా మలయాళంలో హిట్ అయితే తెలుగులో రీమేక్ చేయడం లేదంటే డబ్ చేయడం కోసం ప్రముఖ నిర్మాణ సంస్థ వెయిట్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇక అనుపమ పరమేశ్వరన్ ప్రస్తుతం బైసన్ సినిమాతో పాటు తెలుగులో పరదా అనే సినిమాను చేస్తుంది. ఈ ఏడాది అనుపమ నటించిన, నటిస్తున్న సినిమాలు కనీసం నాలుగు అయిదు అయినా విడుదల అయ్యే అవకాశాలు ఉన్నాయి. వచ్చే ఏడాదిలో ప్రేక్షకుల ముందుకు రావడం కోసం మరో రెండు మూడు సినిమాలను ఇటీవలే అనుపమ కమిట్ అయిందని సమాచారం. త్వరలోనే కొత్త సినిమాల షూటింగ్ ప్రారంభం అయ్యే అవకాశాలు ఉన్నాయి.

శ్రీరామరాజ్యం తర్వాత చిరు-అనిల్ మూవీ కోసం..!

మెగాస్టార్ చిరంజీవి, అనిల్ రావిపూడి కాంబోలో రూపొందుతున్న సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. 2026 సంక్రాంతికి ఈ సినిమా రావడం కన్ఫర్మ్. ఇప్పటికే షూటింగ్ చకచక జరుగుతోంది. ఈ సినిమాలో హీరోయిన్‌గా లేడీ సూపర్ స్టార్ నయనతార నటిస్తున్న విషయం తెల్సిందే. ప్రస్తుతం సినిమా షూటింగ్‌లో చిరంజీవితో పాటు నయనతార కూడా పాల్గొంటుంది. ప్రస్తుతం ఉత్తరాఖండ్‌లోని ముస్సోరీలోని అందమైన లొకేషన్స్ లో చిరంజీవి, నయనతార కాంబో సీన్స్ షూటింగ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. అక్కడ దాదాపు వారం రోజుల పాటు చిత్రీకరణ జరుపుతారు. ఆ తర్వాత తిరిగి హైదరాబాద్ చేరుకుని ఒక చిన్న షెడ్యూల్‌ను ప్లాన్ చేస్తున్నారు.ఒక వైపు షూటింగ్ చేస్తూనే మరో వైపు ప్రమోషన్ కోసం కొన్ని షార్ట్ వీడియోలు, స్కిట్స్ వంటివి దర్శకుడు అనిల్ రావిపూడి షూట్ చేస్తూ ఉన్నాడు. వాటిని విడుదల సమయంలో వదలడం అనిల్ రావిపూడికి అలవాటు. సంక్రాంతికి వస్తున్నాం సినిమాకు అలా చేయడం వల్లే మంచి రీచ్ దక్కింది. సినిమా బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్‌గా నిలిచిన విషయం తెల్సిందే. సంక్రాంతికి వస్తున్నాం సినిమాకు ఏమాత్రం తగ్గకుండా కంటెంట్ పరంగా, పబ్లిసిటీ పరంగా అనిల్ రావిపూడి చాలా అగ్రెసివ్‌గా వ్యవహరించే అవకాశాలు ఉన్నాయి. చిరంజీవిని ప్రమోషన్స్ కోసం ఫుల్‌గా వాడే అవకాశాలు ఉన్నాయి. అయితే నయనతార ఈ సినిమా ప్రమోషన్స్‌కి హాజరు అయ్యేనా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.నయనతార తన సొంత బ్యానర్‌లో రూపొందిన తన సినిమాలకు సైతం ప్రమోషన్స్‌కి హాజరు కాదు. అప్పట్లో బాలకృష్ణ హీరోగా నటించిన శ్రీరామ రాజ్యం సినిమా ప్రమోషన్స్‌కి నయనతార హాజరు అయింది. ఆడియో విడుదల కార్యక్రమం, 50 రోజుల వేడుక తో పాటు పలు కార్యక్రమాల్లో నయనతార పాల్గొన్న విషయం తెల్సిందే. ఆ తర్వాత ఒకటి రెండు సినిమాల ప్రమోషన్స్ లో అలా మీడియా ముందుకు వచ్చింది కానీ పూర్తి స్థాయిలో ప్రమోషన్ కార్యక్రమాలకు హాజరు కాలేదు. కేవలం టాలీవుడ్ సినిమాల ప్రమోషన్స్‌కు మాత్రమే కాకుండా కోలీవుడ్ సినిమాల ప్రమోషన్స్ కి కూడా నయనతార హాజరు కావడం అరుదుగా జరుగుతుంది. ఇప్పుడు మెగా మూవీ ప్రమోషన్ కార్యక్రమాలకు హాజరు అయ్యేందుకు నయనతార ఓకే చెప్పిందట.దర్శకుడు అనిల్ రావిపూడి మొదట కథ చెప్పే సమయంలోనే మొత్తం విషయాలను క్లియర్‌గా చెప్పాడట. సినిమా ప్రమోషన్ కార్యక్రమాల గురించి ఆయన వివరించాడు. అందుకు తగ్గట్లుగానే పారితోషికం అధికంగా ఇచ్చే విధంగా ఒప్పందం చేసుకున్నట్లు సమాచారం అందుతోంది. సాధారణ పారితోషికం కంటే ఎక్కువ ఇచ్చేందుకు మేకర్స్ ఓకే చెప్పడంతో నయనతార ప్రమోషన్స్‌కి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని సమాచారం అందుతోంది. సినిమా విడుదల సమయంలో కనీసం వారం రోజుల పాటు హైదరాబాద్‌లో ఉండి నయనతార సినిమా ప్రమోషన్ కార్యక్రమాలకు హాజరు అయ్యే అవకాశాలు ఉన్నాయని సమాచారం అందుతోంది. నయనతార సినిమా ప్రమోషన్స్‌కి హాజరు అయితే కచ్చితంగా మంచి ఫలితం దక్కవచ్చు.

బోయపాటి నెక్స్ట్ హీరో అతడేనా?

నటసింహ బాలకృష్ణ కథానాయకుడిగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో 'అఖండ2' తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. అన్ని పనులు పూర్తి చేసుకుని భారీ అంచనాల మధ్య సెప్టెంబర్ 25న రిలీజ్ అవుతుంది. అనంతరం బాలయ్య గోపీచంద్ మలినేని ప్రాజెక్ట్ లో బిజీ అవుతాడు. మరి బోయపాటి ఏ హీరోతో పని చేస్తా డు? అంటే ఇంతవరకూ అధికారికంగా ఎలాంటి క్లారిటీ లేదు. కానీ మెగాస్టార్ చిరంజీవిని డైరెక్ట్ చేయడం మాత్రం లాంఛనమే.బోయపాటితో సినిమా చేస్తానని చిరంజీవి పబ్లిక్ గా ప్రకటించిన సంగతి తెలిసిందే. కుదిరితే బాలయ్య కాంబినేషన్ లోనే ఆ సినిమా ఉండాలని కోరారు. ప్రస్తుతానికి అది జరగకపోయినా? చిరంజీవి టార్గెట్ గానే బోయపాటి కథ సిద్ధం చేయడం మాత్రం ఖాయమే. చిరంజీవి నటిస్తోన్న 157వ చిత్రం కూడా సంక్రాంతికి రిలీజ్ అవుతుంది. అఖండ 2 రిలీజ్ అనంతరం బోయపాటి చిరు స్క్రిప్ట్ పై ఫోకస్ పెడతారు.పూర్తి కావడానికి ఎలా లేదన్నా మూడు నాలుగు నెలలు సమయం పడుతుంది. ఈలోపు 157 రిలీజ్ అవు తుంది. కాబట్టి చిరు-బోయపాటిలకు ఎలాంటి క్లాష్ ఉండదు. ప్రాజెక్ట్ సెట్ చేసుకోవడానికి అన్ని రకాలుగా వెసులు బాటు ఉంటుంది. కాకపోతే చిరంజీవిని బోయపాటి ఎలా హైలైట్ చేస్తాడు? అన్నదే ఆసక్తికర అంశం. బాలయ్య-చిరంజీవి ఫాలోయింగ్ మధ్య చిన్న వ్యత్యాసం ఉంది. బాలయ్య లా చిరంజీవి చూపిస్తామంటే అభిమానులు ఒప్పుకోరు.బాలయ్య చిటికేస్తే కుర్చీ వస్తుంది. ఆ సన్నివేశాన్ని ప్రేక్షకులు అంగీకరిస్తారు. బాలయ్య ఇమేజ్ కోణంలో వర్కౌట్ అతుతుంది. అదే స్టైల్ మళ్లీ రజనీకాంత్‌కి వర్కౌట్ అవుతుంది. చిరంజీవితో అలాంటి ఫీట్లు చేయిస్తే మాత్రం రిస్క్ అవుతుంది. చిరంజీవితో బోయపాటి ఎలాంటి సినిమా తీసినా? మెగా ఇమేజ్ ను దృష్టిలో పెట్టుకుని చేయాల్సి ఉంటుంది. అభిమానులు ఆ తరహా కంటెంట్ ని మాత్రమే స్వాగతిస్తారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM